JANA SAINYAM

# జనసైన్యం

ప్రజల పక్షం జనసైన్యం

తెలుగు దినపత్రిక



కరీంనగర్ జిల్లా. సంపుటి 3. సంచిక 330 19 ఆదివారం జూలై 2026 ఎడిటర్ గుంటపల్లిస్వామి https://epaper.janasainyam.in పేజీలు: 12 రూ.5

## గ్రామాలకు వెళ్లి ఎల్‌నినో పరిస్థితులపై అవగాహన కల్పించాలి

జనసైన్యం సిటి

కలెక్టరేట్ లో వ్యవసాయ, భూగర్భజల శాఖ అధికారులతో సమావేశం .

వచ్చేవారం నుంచి గ్రామాల్లో గ్రామ సభలు ఏర్పాటు చేసి.. ఎల్ నినో పరిస్థితులపై రైతులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ చిత్రా మిశ్రా.. అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఎల్ నినో పరిస్థితులు, అధికారులు తీసుకుంటున్న చర్యలపై సమీక్ష నిర్వహించేందుకు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదివారం (ఈనెల 19న) కరీంనగర్ లో పర్యటించనున్నారు. ఈ నేపథ్యంలో శనివారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో వ్యవసాయ శాఖ అధికారులు, భూగర్భజల శాఖ అధికారులతో కలెక్టర్, అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి తో కలిసి సన్నాహక సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. ఎల్ నినోను ఎదుర్కొనేందుకు అత్యవసర ప్రణాళిక లో భాగంగా వ్యవసాయ శాఖ చేపడుతున్న కార్యక్రమాలు, లోటు వర్షపాతం వివరాలు




కలెక్టర్ చిత్రా మిశ్రా

తెలుసుకున్నారు.మండలంలో సాగు చేసే పంటల వివరాలు, నేల స్వభావం, భూగర్భ జలాలు, వర్షపాతం, వాతావరణ పరిస్థితులు, రైతుల వివరాలు పూర్తి నివేదికలతో సమావేశానికి రావాలని మండల వ్యవసాయ అధికారులను ఆదేశించారు. ఇప్పటివరకు ఎంతమంది ఆరుతడి పంటల వైపు మొగ్గు చూపారో వివరాలు నమోదు చేయాలన్నారు. జిల్లాలో కూరగాయల సాగును ప్రోత్సహించాలని హార్టికల్చర్ అధికారులను ఆదేశించారు. కూరగాయల సాగుకు అనుకూలంగా ఉన్న ఆయా మండలాల వివరాలను తెలుసుకున్నారు. ప్రభుత్వం అందిస్తున్న రాయితీ పథకాలను వివరించి, కూరగాయలు, పండ్ల మొక్కల సాగు పెంచాలన్నారు.

ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి

నీటిపారుదల శాఖ, పంచాయతీ, విద్యుత్, రెవిన్యూ శాఖల అధికారులతో సమన్వయం చేసుకొని రైతులకు నష్టం జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు.

అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ..గ్రామ సభల్లో గ్రామాల వారీగా సాంప్రదాయ పంటల వివరాలను నమోదు చేయాలన్నారు. నీరు లేకుంటే ఏ పంటలు సాగు చేసేందుకు రైతులు ఆసక్తి ఉన్నారో.. వారికి ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలను వివరించాలని సూచించారు. సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి, మండల వ్యవసాయ అధికారులు, ఉద్యానవనాధికారులు, భూగర్భ జల శాఖ అధికారులు పాల్గొన్నారు.

## మానవీయ కోణంలో ఎస్సీ, ఎస్టీల సమస్యలను పరిష్కరించాలి

జనసైన్యం సిటి

ఎస్సీ, ఎస్టీ వర్గాల సమస్యలను అధికారులు మానవీయ కోణంలో పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ఆదేశించారు. బాధితులను గౌరవంగా కూర్చోబెట్టి వారి సమస్యలను ఓపికగా వింటేనే వారికి న్యాయం జరిగిందనే నమ్మకం కలుగుతుందని, వారి ఆత్మగౌరవానికి భంగం కలగకుండా ప్రతి అధికారి సున్నితంగా వ్యవహరించాలని సూచించారు.శనివారం సాయంత్రం కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, శ్రీనివాస్ రెడ్డి, డీఆర్వో స్వామి, నగరపాలక సంస్థ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, అడిషనల్ డీసీపీ వెంకటరమణతో కలిసి జిల్లా అధికారులతో ఎస్సీ, ఎస్టీ సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముందు జిల్లా కలెక్టర్ జిల్లాలో అమలవుతున్న సంక్షేమ కార్యక్రమాలను వివరించగా, అనంతరం వివిధ శాఖల అధికారులు తమ శాఖల పరిధిలోని సంక్షేమ పథకాలు, రిజర్వేషన్ల అమలు, అట్రాసిటీ కేసుల పురోగతి, విద్య, ఉపాధి, గురుకులాలు, గిరిజన సంక్షేమ కార్యక్రమాలపై సమగ్ర వివరాలను కమిషన్‌కు సమర్పించారు.సమీక్ష సందర్భంగా బక్కి వెంకటయ్య మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో శిక్షల శాతం (కన్విక్షన్ రేట్) పెంచేందుకు పోలీసులు నాణ్యమైన దర్యాప్తు చేపట్టి, సకాలంలో ఛార్జిషీట్లు దాఖలు చేయాలని ఆదేశించారు. అట్రాసిటీ నిరోధక చట్టాన్ని కచ్చితంగా అమలు చేసి బాధితులకు త్వరితగతిన న్యాయం అందించాలన్నారు. తహసీల్దార్లు, సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన ఫిర్యాదులను అత్యంత సున్నితంగా, మానవీయ దృక్పథంతో పరిష్కరించాలని సూచించారు. మూఢనమ్మకాల నిర్మూలనతో పాటు ఎస్సీ, ఎస్టీ హక్కులు, చట్టాలపై విస్తృత




ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య

స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. బెస్ట్ అవైలబుల్ స్కూల్స్, కులాంతర వివాహ ప్రోత్సాహకం, ఓవర్సీస్ విద్యా పథకం, స్కాలర్‌షిప్‌లు, ఎస్సీ, ఎస్టీ బాధితుల పరిహారం తదితర పథకాలకు సంబంధించిన పెండింగ్ నిధుల పూర్తి వివరాలను వెంటనే ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖ కమిషనర్, కమిషన్‌కు పంపాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ నెలాఖరులో ముఖ్యమంత్రితో సమావేశంలో ఈ అంశాలను ప్రస్తావించి పెండింగ్ నిధుల విడుదలకు కృషి చేస్తామని తెలిపారు. పీఎం-అజయ్ పథకం, అసైన్డ్ భూములు, ఎల్‌పీఎస్ (వ్రూూ) వంటి పథకాల కింద అర్హులైన లబ్ధిదారులను గుర్తించి, ఎంపీడీవోల పర్యవేక్షణలో సమర్థంగా అమలు చేయాలని సూచించారు. ఎస్సీ, ఎస్టీ కుటుంబాల ఆర్థికాభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలను పూర్తిస్థాయిలో వినియోగించాలన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రతి నెల 'సివిల్ రైట్స్ డే' నిర్వహించి, స్టేషన్ హౌస్ ఆఫీసర్లు, తహసీల్దార్లు తప్పనిసరిగా హాజరై ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన చట్టాలు, రిజర్వేషన్లు, సంక్షేమ పథకాలు, ప్రోత్సాహకాలపై అవగాహన కల్పించాలని ఆదేశించారు. అలాగే ప్రతి మూడు నెలలకు ఒకసారి జిల్లా స్థాయి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించి పెండింగ్ అంశాలను సమీక్షించాలని సూచించారు. ఔట్‌సోర్సింగ్ ఉద్యోగాల్లో ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్లు సమర్థవంతంగా అమలయ్యేలా జిల్లా ఉపాధి కార్యాలయం ఆధ్వర్యంలో ప్రత్యేక ఎస్సీ, ఎస్టీ ఔట్‌సోర్సింగ్ సొసైటీ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఉపాధి అవకాశాల్లో సామాజిక న్యాయం తప్పనిసరిగా ప్రతిబింబించాలని అన్నారు.


కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్‌లో అమలవుతున్న విధానాన్ని ఆదర్శంగా తీసుకుని మిగిలిన మూడు పట్టణ స్థానిక సంస్థల్లో కూడా రూ.30 లక్షల యూబీఐ బీమా సదుపాయాన్ని అమలు చేసే అవకాశాలను పరిశీలించాలని అధికారులకు సూచించారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ బాధితులకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కేటాయింపులో ప్రత్యేక ప్రాధాన్యం కల్పించాలని, అర్హులైన బాధితుల వివరాలను వెంటనే సేకరించి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని ఆదేశించారు. పీఎం విశ్వకర్మ పథకం ద్వారా ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన సాంప్రదాయ వృత్తిదారులను గుర్తించి శిక్షణ, ఆర్థిక సహాయం, ఉపాధి అవకాశాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాలు, గ్రామపంచాయతీ భవనాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు (పీహెచ్‌సీలు) ప్రహరీ గోడలతో సహా అవసరమైన మౌలిక వసతుల నిర్మాణాన్ని సంతృప్తి స్థాయిలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.జిల్లా యంత్రాంగం పనితీరును అభినందించిన బక్కి వెంకటయ్య, కరీంనగర్ అధికారులు సమర్థవంతంగా పనిచేస్తున్నారని ప్రశంసించారు. ఇదే స్ఫూర్తితో ఎస్సీ, ఎస్టీల సంక్షేమం, ఆర్థికాభివృద్ధి, విద్య, ఉపాధి, జీవనోపాధి అంశాల్లో మరింత చొరవతో పనిచేయాలని కోరారు.జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా మాట్లాడుతూ కమిషన్ సూచనల మేరకు అన్ని చర్యలు తీసుకుంటామని, పెండింగ్ నిధుల పూర్తి వివరాలను నిర్ణీత సమయంలో కమిషన్‌కు సమర్పిస్తామని తెలిపారు. గ్రామస్థాయిలో ఎస్సీ, ఎస్టీ చట్టాలపై విస్తృత అవగాహన కల్పిస్తున్నామని, ఔట్‌సోర్సింగ్ నియామకాల్లో రిజర్వేషన్ల అమలుకు ప్రత్యేక చర్యలు చేపడతామని చెప్పారు.జిల్లా మండల స్థాయి అధికారులు ఎస్సీ ఎస్టీల సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. జిల్లాలో ఎస్సీ, ఎస్టీ వర్గాల సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నామని తెలిపారు. కమిషన్ సూచించిన మేరకు పెండింగ్ నిధులకు సంబంధించిన పూర్తి వివరాలను సేకరించి నిర్ణీత సమయంలో కమిషన్‌కు సమర్పిస్తామని తెలిపారు. విద్య, ఉపాధి, సంక్షేమం, జీవనోపాధి, గురుకుల విద్యాసంస్థల బలోపేతం, ఎస్సీ, ఎస్టీ వర్గాల సమగ్ర అభివృద్ధికి జిల్లా యంత్రాంగం కట్టుబడి పనిచేస్తుందని పేర్కొన్నారు.ఈ సమావేశంలో రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులు రాంబాబు నాయక్, కొంకటి లక్ష్మీనారాయణ, జిల్లా శంకర్, రేణికుంట్ల ప్రవీణ్, ఆర్డీవోలు షర్మిల, జల కుమారి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ తిరుపతిరావు, ఎస్సీ డెవలప్మెంట్ డిప్యూటీ డైరెక్టర్ భాగ్యలక్ష్మి, డిస్టిక్ ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్ సంగీత, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు. వివిధ సమస్యలను పరిష్కరించారని దళిత సంఘాల నాయకులు ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ కు వినతి పత్రాలు అందజేశారు.



## దామోదర్ కి జన్మదిన శుభాకాంక్షలు



## ప్రత్యూష కు జన్మదిన శుభాకాంక్షలు




# హిందుత్వం పేరుతో మతోన్మాద దాడులు ఆపాలి




**జనసైన్యం సిటి**

విజయ విహారం పత్రిక వ్యవస్థాపకుడు జై భారత్ జాతీయ అధ్యక్షుడు రమణమూర్తి పై  మతోన్మాది కశ్యప్ రెడ్డి టీవీ డిబేట్లో చెప్పుతో దాడి చేయడానికి తీవ్రంగా ఖండిస్తూ తెలంగాణ చౌకు వద్ద నల్ల బ్యాడ్జీలతో కెవిపిఎస్, జై భారత్, యూ సి ఐ డి ,ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం తెలియజేయడం జరిగింది సందర్భంగా కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి తిప్పారపు సురేష్, జై భారత్ జిల్లా అధ్యక్షుడు దండు అంజయ్య మాట్లాడుతూభావ ప్రకటనా స్వేచ్ఛ భారత రాజ్యాంగం కల్పించిన మౌలిక హక్కు అని అన్నారు. భిన్నాభిప్రాయాలను హింసతో కాకుండా చర్చల ద్వారా ఎదుర్కోవాలని, ప్రజాస్వామ్యంలో విమర్శలను సహించే సంస్కృతి పెరగాల్సిన అవసరం ఉందన్నారు.రమణమూర్తిపై జరిగిన దాడిపై పోలీసులు ఫిర్యాదును చట్టప్రకారం విచారించి, వాస్తవాలను నిర్ధారించి, బాధ్యులపై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యంలో రచయితలు, పాత్రికేయులు, కళాకారులు, మేధావులు భయాందోళనలు లేకుండా తమ అభిప్రాయాలను వ్యక్తపరిచే వాతావరణాన్ని ప్రభుత్వం కల్పించాల్సిన బాధ్యత ఉందన్నారు.సమాజంలో మత విద్వేషాలు, హింస, అసహనం పెరగకుండా ప్రతి పౌరుడు రాజ్యాంగ విలువలను గౌరవించాలని, అన్ని మతాల పట్ల పరస్పర గౌరవం, శాంతి, సామరస్యాన్ని కాపాడాలని పిలుపునిచ్చారు. ప్రజల మధ్య ద్వేషాన్ని రెచ్చగొట్టే చర్యలను ఎవరైనా చేపట్టినా చట్టం ముందు సమానంగా బాధ్యత వహించాల్సిందేనని అన్నారు.

జై భారత్ రమణమూర్తిపై జరిగిన భౌతిక దాడిని ప్రజాస్వామ్యవాదులు, మతపెద్దలు, ప్రజాసంఘాలు తీవ్రంగా ఖండించాలి.ఘటనపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై చట్టప్రకారం తక్షణ చర్యలు తీసుకోవాలి. రచయితలు, పాత్రికేయులు, కళాకారులు, మేధావులపై బెదిరింపులు, దాడులను అరికట్టేందుకు ప్రభుత్వం సమర్థవంతమైన చర్యలు చేపట్టాలి.మతం పేరుతో ద్వేషం, హింసను ప్రోత్సహించే చర్యలను అరికట్టి, రాజ్యాంగ విలువలు, శాంతి, సామరస్యాన్ని పరిరక్షించాలి.ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా నాయకులు కండె రాజు, దుర్గం ప్రగ్నేష్ కుమార్, గొల్లపల్లి లచయ్యా, కొండ సురేష్, కృదసి కుమార్,  జై భారత్ నాయకులు కే రాజమల్లు, జీవన్ , యూసీఐడి నాయకులు ఎండి హుస్సేన్, ఎస్కే గౌస్ సయ్యద్, జవీద్ లు పాల్గొన్నారు.

# సీడ్ ప్లాంట్ల యజమానులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి

**జనసైన్యం సిటి**



కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా రైతాంగాన్ని ఆర్థికంగా మోసం చేస్తూ, పెద్ద ఎత్తున దోపిడీ చేస్తున్న జిల్లాలోని సీడ్ ప్లాంట్ల యజమానులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి రైతాంగానికి న్యాయంగా రావలసిన డబ్బులు ఇప్పించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి డిమాండ్ చేశారు. శనివారం రోజున స్థానిక పార్టీ కార్యాలయంలో హుజురాబాద్ మండల కమిటీ సమావేశం కామ్రేడ్ కే చంద్రయ్య అధ్యక్షతన జరిగింది. సమావేశంలో మండలంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను చర్చించి, భవిష్యత్తు కార్యాచరణను ప్రకటించారు.

ఈ సందర్భంగా వాసుదేవరెడ్డి మాట్లాడుతూ హుజురాబాద్ నియోజవర్గంలో పెద్ద ఎత్తున రైతులు వరి విత్తనాలు ఉత్పత్తి చేస్తారని, ఉత్పత్తి చేసిన విత్తనాలను సీడు ప్లాంట్లకు విక్రయిస్తారన్నారు. సీడ్ ప్రొడ్యూసర్స్ అసోసియేషన్ యాసంగి సీజన్ గాను ధరలు నిర్ణయించి రైతాంగంతో అగ్రిమెంట్ చేసుకున్నారని, దీంతో రైతులు అనేక వ్యయ ప్రయాసలకు ఓర్చి పంటలు పండించి అగ్రిమెంట్ చేసుకున్న ఒప్పందం మేరకు ఆయా సీడ్ .ప్లాంట్ లో విక్రయించారన్నారు రైతుల కష్టం సీడ్ ప్లాంట్లకు చేరిన తర్వాత సీడ్ ప్లాంట్ యజమానులు ధరలు తగ్గిస్తూ నిర్ణయం చేయడం రైతులను మోసం చేయడమే అన్నారు. 2025 నవంబర్లో చేసిన అగ్రిమెంట్ ను  తుంగలో తొక్కి 2026 మే లో రైతులను దోచుకునే మరో అగ్రిమెంటు రాసుకున్నారని గుర్తు చేశారు. పంట పండించక ముందు ఒక అగ్రిమెంటు పండించిన తర్వాత సీడు ప్లాంట్లకు ధాన్యం వెళ్లిన తర్వాత మరో అగ్రిమెంటు తయారుచేసి రైతుల నోట్లో మట్టి కొట్టే సీడ్ ప్లాంట్ యజమానులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి సంవత్సరం రైతుల నుండి తరుగు పేరుతో తూకం పేరుతో కోతలు విధిస్తూ కోట్ల రూపాయలు అక్రమంగా గడించి బడా బాబులుగా చలామణి అవుతున్న సీడ్ ప్లాంట్  యజమానులపై నాన్ బెలేబుల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. 2025లో ఉన్న అసోసియేషన్ కమిటీ చేసిన తీర్మానాన్ని కాదని అసోసియేషన్ కమిటీ మారడంతో 2026 లో నూతన కమిటీరైతులను నిలువునా దోపిడీ చేసే తీర్మానం చేసిందన్నారు. రైతులతో ఒప్పందాలు చేసుకొని పంట పండిన తర్వాత మిల్లుల్లో చేరిన తర్వాత ధరలు తగ్గించడం రైతుల గొంతు నులకడమేనన్నారు. ఒప్పందం ప్రకారం మాకు వరి ధాన్యం డబ్బులు చెల్లించాలనిసీడ్ ప్లాంట్  యజమానులను రైతులు అడిగితే తగ్గించి ఇస్తాం మీ ఇష్టం ఉంటే తీసుకోండి లేదంటే మీ ఇష్టం ఉన్నది చేసుకోండి అంటూ రైతులను సీడ్ ప్లాంట్ యజమానులు అవమాన పరుస్తూ బెదిరిస్తున్నారన్నారు.

జిల్లా కలెక్టర్, వ్యవసాయ శాఖ అధికారులు సీడ్ ప్లాంట్ల యజమానులపై చట్టరీత్యా చర్యలు తీసుకొని, రైతాంగానికి న్యాయంగా రావలసిన డబ్బులు ఇప్పించని ఎడల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో దశలవారీగా ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కట్టించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అర్హులైన పేదలకు వెంటనే పంపిణీ చేయాలని లేని ఎడల అర్హులైన పేదలతో డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను ఆక్రమిస్తామని హెచ్చరించారు. ప్రభుత్వ విద్యా, వైద్య రంగాల్లో మౌలిక వసతులు కల్పించి ఎలాంటి అసౌకర్యాలు లేకుండా చూడాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, ఆస్పత్రుల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.ప్రైవేటు విద్యా, వైద్య రంగాల్లో ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలన్నారు. రైతులకు అవసరమైన యూరియా, డిఏపి కాంప్లెక్స్ ఎరువులు, సరిపడా విత్తనాలు, క్రిమిసంహారక మందులు ఎలాంటి కొరత లేకుండా రైతులకు అందుబాటులో ఉంచాలన్నారు. రైతులకు నష్టం చేసే యూరియా యాప్ ను రద్దుచేసి రైతాంగానికి సరిపడా యూరియా అందుబాటులో ఉంచాలన్నారు. 8 రకాల వరి వంగడాలకే బోనస్ చెల్లిస్తామని అధికారులు, ప్రభుత్వం మౌఖిక ఆదేశాలు ఇవ్వడంతో ఇతర రకాల నార్లు పోసిన రైతులు ఆందోళన చెందుతున్నారన్నారు. వ్యవసాయ శాఖ గతంలో ప్రకటించిన 33 రకాల వరి వంగడాలకు బోనస్ యధావిధిగా చెల్లించాలని డిమాండ్ చేశారు.

వ్యవసాయానికి నాణ్యమైన 24 గంటల విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. జిల్లాలో వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో ప్రభుత్వం తగిన విధంగా పరిస్థితులను అంచనా వేసి అవసరమైన సహాయక చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.రైతులకు నష్టం కలిగించే మూడవ రైతు డిస్కాంను రద్దు చేయాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండ గడుతూ ఆగస్టు చివరి వరకు గ్రామాల్లో సభలు, సమావేశాలు, చర్చ గోస్ట్ లు, సదస్సులు నిర్వహిస్తామన్నారు. ఈ సమావేశంలో పార్టీ మండల కార్యదర్శి కొప్పుల శంకర్ మండల కమిటీ సభ్యులు ప్రతాప శ్రీనివాస్ కొంకట చంద్రయ్య, ఇమ్మడి దేవేందర్, అజ్జు, శ్రీకాంత్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాతకు సాగునీటిని అందించి ఆదుకోవాలి



జనసైన్యం సిటి

ప్రస్తుత పరిస్థితులను పరిశీలిస్తే వర్షాభావ పరిస్థితులు రైతాంగాన్ని తీవ్ర ఆందోళనకు గురిచేస్తున్నాయని తాజా మాజీ ఎంపీపీ శ్రీ చిలుక రవీందర్ అన్నారు.వర్షాకాలం ప్రారంభమై దాదాపు రెండు నెలలు గడుస్తున్నప్పటికీ ఆశించిన స్థాయిలో వర్షపాతం నమోదు కాకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఎంతో ఆశతో అప్పులు చేసి విత్తనాలు కొనుగోలు చేసి పొలాల్లో విత్తిన రైతులు ఇప్పుడు ఆకాశం వైపు ఆశగా ఎదురుచూస్తున్నారని తెలిపారు. వరి నార్లు పోసి, అవి ముదిరిపోతున్నా పొలాల్లో నాటేందుకు నీరు లేక రైతులు తీవ్ర మనోవేదనకు గురవుతున్నారని పేర్కొన్నారు.వ్యవసాయం పూర్తిగా ప్రకృతిపై ఆధారపడినప్పటికీ, ప్రకృతి సహకరించని సమయంలో రైతులకు ప్రభుత్వం అండగా నిలవాల్సిన బాధ్యత ఉందన్నారు. ప్రస్తుతం రైతులకు ప్రధాన ఆశ కాలువల ద్వారా అందే సాగునీరేనని పేర్కొంటూ, ప్రభుత్వం వెంటనే ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని కోరారు.ముఖ్యంగా కన్నెపల్లి పంపులను తక్షణమే ప్రారంభించి కాలువల ద్వారా సాగునీటిని విడుదల చేయడం ద్వారా వేలాది ఎకరాల్లో నిలిచిపోయిన సాగును కాపాడాలని విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే రైతులు విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, కూలీల ఖర్చులతో భారీగా పెట్టుబడులు పెట్టారని, ఈ దశలో సాగునీరు అందకపోతే వారికి తీవ్ర ఆర్థిక నష్టం వాటిల్లే ప్రమాదం ఉందన్నారు.రైతు నష్టపోతే దాని ప్రభావం కేవలం ఒక కుటుంబంపైనే కాకుండా గ్రామీణ ఆర్థిక వ్యవస్థ మొత్తంపైనా పడుతుందని అన్నారు. వ్యవసాయ కూలీలు, చిన్న వ్యాపారులు, వ్యవసాయంపై ఆధారపడిన అనేక కుటుంబాల జీవనోపాధి రైతు పంటపైనే ఆధారపడి ఉంటుందని గుర్తు చేశారు.దేశానికి వెన్నెముకైన రైతును కాపాడటం ప్రతి ప్రభుత్వ బాధ్యత అని పేర్కొంటూ, రైతు బాగుంటేనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని, గ్రామాలు అభివృద్ధి చెందితేనే రాష్ట్రం, దేశం సుభిక్షంగా ఉంటాయని అన్నారు. రైతుల ఆవేదనను అర్థం చేసుకుని ప్రభుత్వం వెంటనే స్పందించి సాగునీటిని అందించే దిశగా అత్యవసర చర్యలు చేపట్టాలని కోరారు.ఇది ప్రభుత్వాన్ని విమర్శించడానికి కాదు. రైతుల పక్షాన, వారి ఆవేదనను ప్రభుత్వ దృష్టికి కి తీసుకెళ్లే ఒక హృదయపూర్వక విజ్ఞాపన మాత్రమే. రైతును కాపాడితేనే వ్యవసాయం నిలబడుతుంది... వ్యవసాయం నిలబడితేనే దేశం సుభిక్షంగా ఉంటుందని ఉద్ఘాటించారు.

# మహిళా సాధికారతలో యువత పాత్రపై ఎస్సే రచన పోటీలు




యువతలో సామాజిక బాధ్యత, మహిళా సాధికారతపై అవగాహన పెంపొందించేందుకు ఎస్‌కేఎన్‌ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల, జగిత్యాల జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో "మహిళా సాధికారతలో యువత పాత్ర" అనే అంశంపై వ్యాసరచన పోటీలు ఘనంగా నిర్వహించారు. ఈ పోటీల్లో ఎస్‌కేఎన్‌ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలతో పాటు ప్రభుత్వ మహిళా డిగ్రీ & పీజీ స్వయంప్రతిపత్తి కళాశాల, జగిత్యాలకు చెందిన ఎన్ఎస్ఎస్ స్వచ్ఛంద సేవకులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి భారత ప్రభుత్వ యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ మాజీ జిల్లా అధికారి శ్రీ తిరుపతి రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నేటి యువత జీవన నైపుణ్యాలు (Life Skills), ప్రపంచ స్థాయి నైపుణ్యాలు (Global Skills), నాయకత్వ లక్షణాలు, కమ్యూనికేషన్ నైపుణ్యాలు, డిజిటల్ సామర్థ్యాలు పెంపొందించుకొని ప్రపంచవ్యాప్తంగా లభించే అవకాశాలను అందిపుచ్చుకోవాలని సూచించారు. 2047 నాటికి భారతదేశాన్ని ప్రపంచంలోనే అగ్రగామి దేశంగా తీర్చిదిద్దాలన్న గౌరవ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ "వికసిత్ భారత్ – 2047" లక్ష్య సాధనలో యువత కీలక పాత్ర పోషించాలని అన్నారు.ప్రతి యువకుడు, ప్రతి ఎన్ఎస్ఎస్ స్వచ్ఛంద సేవకుడు మై భారత్ (MY Bharat) పోర్టల్లో తమకు సంబంధించిన విభాగంలో తప్పనిసరిగా నమోదు చేసుకొని, అందుబాటులో ఉన్న శిక్షణ, సేవా, నాయకత్వ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.అనంతరం వ్యాసరచన పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మెరిట్ సర్టిఫికెట్లు అందజేసి అభినందించారు.ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ జిల్లా సమన్వయకర్త ప్రొఫెసర్ ఎ. శ్రీనివాస్ మాట్లాడుతూ, ఇలాంటి విలువలతో కూడిన కార్యక్రమాన్ని నిర్వహించడం కళాశాలకు గర్వకారణమని అన్నారు. మహిళా సాధికారత, సామాజిక బాధ్యత, దేశాభివృద్ధిలో యువత పాత్రను చాటిచెప్పే ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులను అభినందించారు. ఎన్ఎస్ఎస్ ద్వారా విద్యార్థుల్లో సేవాభావం, నాయకత్వ లక్షణాలు, క్రమశిక్షణ, సామాజిక చైతన్యం పెంపొందుతాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బాల్య వివాహాల నిర్మూలన అవగాహన సమన్వయకర్త శ్రీ భూమేష్, మై భారత్ పోర్టల్ జగిత్యాల జిల్లా కోఆర్డినేటర్ శ్రీ గణేష్, ఎన్‌సీసీ అధికారి లెఫ్టినెంట్ డాక్టర్ పి. రాజు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారులు డా. సంగీతారాణి, డా. సుజాత, డా. శ్రీలక్ష్మి, శ్రీ కె. శ్రీనివాస్, గ్రంథపాలకులు శ్రీ కె. సురేందర్, అధ్యాపకులు ఎ. గోవర్ధన్, రజిత, కవిత, సుప్రియ, నరేష్ తదితరులు పాల్గొన్నారు.కార్యక్రమంలో ఇరు కళాశాల ఎన్ఎస్ఎస్ స్వచ్ఛంద సేవకులు పెద్ద సంఖ్యలో పాల్గొని మహిళా సాధికారతపై తమ ఆలోచనలను వ్యాసరచన ద్వారా వ్యక్తపరిచారు. కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

# వర్షాలు బాగా కురవాలని గ్రామదేవతలకు పూజలు

గునుకుల కొండాపూర్ గ్రామ సర్పంచ్ సొల్లు అజయ్ వర్మ మరియు పాలకవర్గం ఆధ్వర్యంలో వర్షాలు బాగా కురవాలని రైతులు సుభిక్షంగా ఉండాలని పంటలు బాగా పండాలని గ్రామదేవతలకు గ్రామంలో ఉన్న దేవాలయాల వద్దకు వెళ్లి అక్కడ ప్రత్యేక పూజలు నిర్వహించి జలాభిషేకం చేయడం జరిగింది. పాలకవర్గ సభ్యులు గ్రామ పెద్దలు పాల్గొని పూజలు నిర్వహించారు.




# ఐక్యత, అద్భుత రుచులను పంచుతున్న ఐస్ క్రీమ్

ఆచార్య : మధుసూదన్ రెడ్డి బుర్ర

## (జూలై 19న "జాతీయ ఐస్ క్రీమ్ దినోత్సవం" సందర్భంగా)



ప్రతి సంవత్సరం జూలై మూడవ ఆదివారం నాడు కొన్ని నోరూరించే స్వచ్ఛమైన ఆనందాన్ని పంచే "జాతీయ ఐస్ క్రీమ్ దినోత్సవం"ను, 1984లో అమెరికా అధ్యక్షుడు రోనాల్డ్ రీగన్ స్థాపించారు. 2026 జూలై 19న, 90 శాతానికి పైగా పాశ్చాత్య జనాభా, ముఖ్యంగా అమెరికన్లు ఆస్వాదించే ఈ విందును ఇది జరుపుకుంటుంది, కానీ ఇప్పుడు ఇది ప్రపంచమంతటా విస్తరించింది. వేడి వేసవిని అనుభవించే ఉత్తరార్ధగోళంలో, జూలై నెలను "జాతీయ ఐస్ క్రీమ్ నెల"గా కూడా పాటిస్తారు. ఇప్పుడు ఐస్ క్రీమ్ రుచి అన్ని కాలాల్లోనూ విస్తరించింది. రోనాల్డ్ రీగన్ చట్టంగా ఆమోదించిన ఈ మధురమైన సంప్రదాయం, ప్రతి ఒక్కరినీ తమకు ఇష్టమైన రుచులను ఆస్వాదించడానికి ఆహ్వానిస్తుంది. ఈ రోజు పేద, ధనిక, పిల్లలు, వృద్ధులు అనే తేడా లేకుండా మత, జాతి భేదం లేకుండా ఐస్ క్రీమ్ ప్రియులందరినీ ఒకచోట చేర్చుతుంది.

**జాతీయ ఐక్యతకు చిహ్నం :**

సగటు అమెరికన్లు ప్రతి సంవత్సరం సుమారు 18 పౌండ్ల ఐస్ క్రీమ్ తింటారు, ఇది జూలై నెల వేసవి ఉష్ణోగ్రతలలో గరిష్ట స్థాయికి చేరుకుంటుంది. కుటుంబ సభ్యులు మరియు స్నేహితులతో కలిసి దేశం యొక్క అత్యంత ఇష్టమైన ఘనీభవించిన రుచికరమైన స్వీట్ లేదా డెజర్ట్‌ను ఆస్వాదిస్తూ, సేద తీరడానికి ఇది ఒక మార్గం. ఈ వేడుకలో భాగంగా ప్రమోషన్లు, రుచి చూసే కార్యక్రమాలు, కొత్త ఫ్లేవర్ల ఆవిష్కరణలు, మరియు ప్రపంచవ్యాప్తంగా అభిమానాన్ని చూరగొన్న ఈ డెజర్ట్‌ను ఆస్వాదించడానికి సృజనాత్మక మార్గాలు ఉంటాయి. ఐస్ క్రీమ్ కేవలం ఒక స్వీట్ లేదా డెజర్ట్ మాత్రమే కాదు – ఇది సౌకర్యం, ఐక్యత, సృజనాత్మకత మరియు పంచుకున్న ఆనందానికి చిహ్నం. ఐస్ క్రీమ్ పరిశ్రమ వ్యవసాయం, ఆతిథ్యం మరియు చిన్న వ్యాపారాలలో కూడా ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. ఈ కాలాతీత డెజర్ట్ యొక్క గతాన్ని గుర్తుచేసే మరియు ఆర్థిక విలువ రెండింటినీ మనం వేడుకగా జరుపుకుంటాము.

**ఆరోగ్యంపై ఐస్ క్రీమ్ ప్రభావం :**

ఐస్ క్రీమ్ తక్షణ శక్తిని అందించి, డోపమైన్ మరియు సెరోటోనిన్ వంటి మెదడులోని మంచి అనుభూతిని కలిగించే రసాయనాల విడుదలను ప్రేరేపిస్తుంది. అయితే, దానిలోని అధిక చక్కెర మరియు సంతృప్త కొవ్వు పదార్థాలు రక్తంలో గ్లూకోజ్ స్థాయిలను పెంచుతాయి (చెడు నాణ్యా కొలెస్ట్రాల్ ద్వారా టైప్ 2 డయాబెటిస్ వచ్చే ప్రమాదం ఉంది) మరియు దీనిని అధికంగా తీసుకుంటే బరువు పెరగడం లేదా జీర్ణ అసౌకర్యానికి దారితీయవచ్చు. మరోవైపు, ఐస్ క్రీమ్ అవసరమైన సూక్ష్మపోషకాలకు మూలం. ఇది పాల ఆధారితమైనది కాబట్టి, బలమైన ఎముకలు మరియు దంతాలను కాపాడుకోవడానికి కీలకమైన కాల్షియం, విటమిన్ డి లను అందిస్తుంది. ఐస్ క్రీమ్‌లో విటమిన్ ఎ మరియు ప్రోటీన్లు కూడా ఉంటాయి. ఐస్ క్రీమ్‌ను ఎక్కువగా తినడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు పెరగడం, గుండె ఆరోగ్యానికి ప్రమాదం, కడుపు ఉబ్బరం లేదా గ్యాస్ వంటి జీర్ణ సమస్యలు రావడమే కాకుండా, బ్రెయిన్ ఫ్రీజ్ కారణంగా ఐస్ క్రీమ్ తలనొప్పి అనే సమస్య కూడా వస్తుంది.

**ఐస్ క్రీముల చరిత్ర:**

వెనీలా అత్యంత ప్రజాదరణ పొందిన ఐస్ క్రీమ్ రుచిగా నిలిచింది, దాని తర్వాత చాక్లెట్ మరియు కుకీస్ ఉ క్రీమ్ ఉన్నాయి. ఇది గడ్డకట్టిన రూపంలో ఉన్నప్పటికీ, ఐస్ క్రీమ్ వాస్తవానికి ఒక పురాతనమైన తీపి పదార్థం. ఐస్ క్రీమ్ ఆవిష్కరణ క్రీ.పూ. 509 ప్రాంతంలో ఇరాన్‌లో జరిగిందని నమ్ముతారు. చాలా సంవత్సరాల తర్వాత క్రీ.శ. 400లో, పర్షియన్లు ఐస్ క్రీమ్‌లకు మరో రుచిని జోడించారు. క్రీ.శ. 697 ప్రాంతంలో చైనీయులు, ఉప్పు మరియు మంచుతో కూడిన ఒక ఘనీభవించిన పాల ఉత్పత్తిని తీసుకున్నారు. మొట్టమొదటి పాల ఆధారిత ఐస్ క్రీమ్‌ను 1640లలో ఉపయోగించారు.

భారతదేశంలో, అమూల్ నంబర్ వన్ ఐస్ క్రీమ్ బ్రాండ్, దాని తర్వాత క్వాలిటీ వాల్స్, వాడిలాల్, మదర్ డైరీ, నాచురల్స్, హేవ్‌మోర్ మరియు మరికొన్ని ఉన్నాయి.

# మేళాను సందర్శించి బీసీ కళాకారులను ప్రోత్సహించండి




ఆషాఢ బోనాల ఉత్సవాల సందర్భంగా హెచ్ఎండీఏ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన కులవృత్తుల మేళాకు నగర ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తున్నదని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. బోనాల పండుగకు అవసరమైన కుండలు, బుట్టలు, మట్టి పాత్రలు తదితర సంప్రదాయ వస్తువులను పెద్ద ఎత్తున కొనుగోలు చేస్తూ ప్రజలు కళాకారులను ప్రోత్సహిస్తున్నారని ఆయన పేర్కొన్నారు.మొత్తం 60 స్టాళ్లతో 15 రోజుల పాటు నిర్వహిస్తున్న ఈ కులవృత్తుల మేళాను రేపు ఆదివారం సెలవు దినం సందర్భంగా కుటుంబ సమేతంగా సందర్శించి, బీసీ వర్గాలకు చెందిన కళాకారులు తయారు చేసిన ఉత్పత్తులను కొనుగోలు చేసి ప్రోత్సహించాలని మంత్రి ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం సంప్రదాయ కులవృత్తులకు నూతన ఉత్తేజమిస్తూ, బీసీ వర్గాలకు చెందిన కళాకారులు తమ ఉత్పత్తులను నేరుగా ప్రజలకు విక్రయించుకునేందుకు ప్రత్యేక స్టాళ్లను ఏర్పాటు చేసినట్లు మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా సంప్రదాయ వృత్తులకు ప్రోత్సాహం లభించడంతో పాటు వేలాది మంది కళాకారుల జీవనోపాధికి భరోసా కలుగుతుందని చెప్పారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, జీవన విధానంలో అంతర్భాగంగా ఉన్న అనేక కులవృత్తులు కనుమరుగుకాకుండా కాపాడేందుకు ఇటువంటి ప్రదర్శనలు ఎంతో దోహదపడతాయని మంత్రి పేర్కొన్నారు. ఈ వృత్తులు రాష్ట్ర సాంస్కృతిక వారసత్వాన్ని పరిరక్షించడమే కాకుండా పర్యావరణహితమైన, ఆరోగ్యకరమైన జీవనశైలిని కూడా ప్రోత్సహిస్తాయని అన్నారు.ఈ ప్రదర్శనలో టెర్రకోట ఉత్పత్తులు, మట్టి పాత్రలు, జనపనార ఉత్పత్తులు, మేదర బుట్టలు, గద్వాల్ చీరలు, పోచంపల్లి ఇకత్ చేనేత వస్త్రాలు, నిర్మల్ బొమ్మలు, నిర్మల్ చిత్రకళా ఉత్పత్తులు, వెండి ఫిలిగ్రీ కళాఖండాలు, వరాహి హస్తకళ ఉత్పత్తులు, వరంగల్ దుర్రీలు, నారాయణపేట చేనేత వస్త్రాలు, పెంబర్తి ఇత్తడి కళాఖండాలు, సెర్ప్, మెప్మా ఆధ్వర్యంలోని సేంద్రీయ ఆహార ఉత్పత్తులు, రానున్న వినాయక చవితి సందర్భంగా పర్యావరణహిత మట్టి వినాయక విగ్రహాలు, పూసల కళాఖండాలు, సంప్రదాయ ఔషధాలు, విశ్వకర్మ కళాకారుల ఉత్పత్తులు, ప్రభుత్వ విజయ డెయిరీ ఉత్పత్తులు ప్రజలకు అందుబాటులో ఉన్నాయని మంత్రి తెలిపారు.ప్రదర్శనలో పాల్గొన్న కళాకారుల నైపుణ్యాన్ని మంత్రి అభినందిస్తూ, తమ సంప్రదాయ కళలు, కులవృత్తులను భావితరాలకు అందించే దిశగా నిరంతరం కృషి చేయాలని ఆకాంక్షించారు. ప్రజలు స్థానిక కళాకారుల ఉత్పత్తులను కొనుగోలు చేయడం ద్వారా సంప్రదాయ కులవృత్తులను పరిరక్షించడమే కాకుండా వేలాది మంది కళాకారుల కుటుంబాలకు అండగా నిలుస్తారని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.


The Pride of TELANGANA | MAHARASHTRA
The Premier for IIT | NEET Coaching
ALPHORES NEET ACADEMY
SCRIPTING HISTORY AGAIN !
CONTINUING THE INDOMITABLE TOUR OF SUCCESS
WITH OUTSTANDING MARKS IN NEET-UG 2026
Dr. V. NARENDER REDDY garu
Chairman
647
DUDAM RITHWIK
564
SIDDHANTA CHATURVEDI
557
SYED MALAZUDDIN
551 P. SHRUTWIKA
548 GULAM MOHAMMED HUSSAIN
541 B. ABHIGNA
540 L. ANANTH SAI
538 N. SRIHITHA
537 D. SHREYANSH
522 K. AKSHITHA
515 B. RUTHWIK
512 J. SRIVYTHRI
509 T. HARSHITHA
508 S.SATHWIKA
507 A. SATYA BRHAMANI
505 B. AKSHARA
502 NIDA
501 G.RISHITHA
501 ZAHRA MAJID KHAN
495 N. MAITHREYI
492 SHEIK NAWAZ ALI
488 SYEDA SARA FATHIMA
486 HANIFA
483 SRIVALLI
482 P. CHANDANA
481 ARSHA HAMSINI
481 BUSHRA MUZAMMIL
480 GANDHAM VYSHNAVI
480 J SARUYUH
476 ARIBA MEHREEN
473 KANDUKURI BRIDGET
473 G. HARSHITHA
469 EMAMA SHAZFA AJAZ
467 GADDE DIYA SRI
467 HABEEBA BATOOL
467 SALEHA KULSUM
465 CH.RISHITHA
465 D. TEJASWINI REDDY
464 JAKKU ANJANA
464 A. VAISHNAVI
464 CH.THANISH
460 RENU SRI
460 SHAZIYA ANJUM
459 SHAHREEN FATHIMA
458 T. MARIYAMMA
456 G. NANDHINI
454 B. DEEKSHITHA
454 K. SRIVANI
453 V. RUCHITHA
452 ZOHA SHAFATAEN
Many More...
RESULTANT LONG TERM NEET BATCHES ARE IN PROGRESS
FREE NEET COACHING WITH RESIDENTIAL FACILITY TO 400+ SCORERS IN NEET 2026
Proud to Share....
150+ ALPHORESIANS
are likely to get the MBBS Seats
CORDIAL WISHES ! STAFF & PARENTS FOR INSPIRATIONAL MOTIVATION & GREAT SUPPORT
SPECTACULAR WISHES ! STUDENTS FOR THE MIRACULOUS MILESTONES
RIMNAGAR 91335 88857 | JAGTIAL 92470 66444 | WARANGAL 9160427444 | HANAMKONDA 91333 12830
IANCHERIAL 91602 64443 | NIRMAL 91602 94446 | ARMOOR 91604 63444 | NIZAMABAD 91604 15444
SUCHITRA ALWAL 91608 61444 | GHATKESAR 91601 28444
KARMANGHAT 92468 34441 | NEW NALLAKUNTA 91608 6744

# కరీంనగర్ జిల్లా ప్రజలకు శుభవార్త




బ్యాడ్మింటన్ . టేబుల్ టెన్నిస్ .చెస్ .క్యారం బోర్డు రంగంలో ఆసక్తిగలవారికి గంటకు 300 రూపాయల చొప్పున కోర్టును, బ్యాడ్మింటన్, టేబుల్ టెన్నిస్ .చెస్ .క్యారం బోర్డు ఆటకు ఇవ్వబడును. ముందస్తు బుకింగ్ చేసుకున్న వారికి ఇవ్వబడును

బుకింగ్ చేసుకోవాల్సిన

ఫోన్ నెంబర్

9246966660



## ఆట వేళలు

ఉదయం 5 గంటల నుంచి

రాత్రి 10 గంటల వరకు






మన కరీంనగర్ జిల్లా కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఇండోర్ స్టేడియంలో క్రీడాకారుల కోసం ప్రత్యేకంగా బ్యాడ్మింటన్. టేబుల్ టెన్నిస్ .క్యారం బోర్డు. చెస్. వంటి క్రీడలను ఇప్పుడు మన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఇండోర్ స్టేడియంలో శిక్షణ ఇవ్వబడును. నిపుణులైన కోచులచే బ్యాడ్మింటన్. టేబుల్ టెన్నిస్ .చెస్ .క్యారం బోర్డు వంటి క్రీడలలో శిక్షణ ఇవ్వబడును.కరీంనగర్ జిల్లా లోని విద్యార్థినీ విద్యార్థులను మంచి క్రీడాకారులుగా తీర్చిదిద్దేందుకు నిపుణులైన కోచునులచే శిక్షణ ఇవ్వబడును.

ఆట వేళలు

ఉదయం 5 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు

ఇండోర్ స్టేడియం క్రీడాకారుల కోసం తెరిచి ఉంచబడును. కావున ఆసక్తిగల క్రీడాకారులు విద్యార్థిని విద్యార్థులు శిక్షణ కోసం మరియు ఆట ఆడుకునే అందుకోసం సంప్రదించవలసిన ఫోన్ నెంబర్.9246966660









# జనచిత్రం

## పార్కింగ్ స్థలాలు లేని వైన్సులు, బార్లు, పర్మిట్ రూములపై చర్యలు తీసుకోవాలి



**జనసైన్యం సిటి**



కరీంనగర్ లోని అంబేడ్కర్ స్టేడియం చౌరస్తాలో ఉన్న వైన్సులు బార్లు పార్కింగ్ స్థలం లేకుండా నడుపుతున్నారు స్మార్ట్ సిటీలో భాగంగా నిర్మించిన ఫుట్పాత్ లను ఆక్రమించి రోడ్ల పైననే వ్యాపారం చేసుకుంటున్నారు దానికి తోడు రోడ్డుకు ఇరువైపులా ఆటోలు కార్లు పార్కింగ్ చేయటం వందలాది బండ్లను రోడ్డుపై పార్కింగ్ చేసి గంటల తరబడి మద్యం సేవిస్తూ ప్రజలను అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారని అఖిల భారత యువజన సమైక్య AIYF జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చారి ఒక ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్టేడియం చుట్టుప్రక్కల అనేకమైన స్కూలు ఉన్నాయని స్టేడియంలోకి నిత్యం వేలాదిమంది జనాలు వాకింగ్ నిమిత్తం వస్తుంటారని అదే రోడ్డుపై నిత్యం జనాలు వస్తూపోతూ ఉంటారని వైన్సులు, బార్లకు ఎలాంటి పార్కింగ్ స్థలాలు లేనందున రోడ్లపై పార్కింగ్ చేసి మద్యం సేవిస్తూ ఉంటారు అలా చేయడం వల్ల స్త్రీలు ఆడపిల్లలు వాకర్లు జనాలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అదేంటి అని ఎవరైనా ప్రశ్నిస్తే మందుబాబులు వీరంగం సృష్టిస్తున్నారని తద్వారా నిత్యం అనేక గొడవలు రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని అదే ఏరియాలో ఉన్న చిన్న చిన్న గల్లీలను పూర్తిగా బ్లాక్ చేసి విచ్చలవిడిగా మద్యం ప్రియులు బండ్లను పార్కింగ్ చేస్తున్నారు ఇంత జరుగుతున్నా కూడా ఎక్సైజ్ అధికారులు కానీ పోలీస్ అధికారులు కానీ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం లేదని వారిచ్చే మామూళ్లకు అధికారులు అమ్ముడుపోయారేమోనని అనుమానాన్ని వ్యక్తం చేశారు కరీంనగర్ లో ఉన్న అన్ని వైన్స్ ముందు బార్ల మందు ఇదే తంతు నడుస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా పోలీస్ ఉన్నతాధికారులు ఎక్సైజ్ ఉన్నతాధికారులు మున్సిపల్ అధికారులు చొరవ తీసుకొని పార్కింగ్ స్థలాలు లేని వైన్స్ లపై బార్లపై మరియు రోడ్లను ఆక్రమించి వ్యాపారం చేసుకునే వారిపై కఠినంగా చర్యలు తీసుకొని వాటిని మూసివేయాలని ప్రజలు ముఖ్యంగా స్త్రీలు ఆడపిల్లలు ఆనందంగా ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రయాణించే విధంగా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు లేని పక్షంలో ప్రజలను వాకర్లను కలుపుకొని పెద్ద ఎత్తున అఖిల భారత యువజన సమైక్య కరీంనగర్ జిల్లా సమితి పక్షాన పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఇాఖీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కసిబోజుల సంతోష్ చారి హెచ్చరించారు.

## పార్లమెంటులో ప్రవేశపెట్టే విబిఎస్ఏ బిల్లును వ్యతిరేకించండి

**జనసైన్యం సిటి**




ఈనెల 20 నుండి జరగబోయే పార్లమెంటు సమావేశాల్లో కేంద్ర ప్రభుత్వం విద్యారంగ విధానానికి వ్యతిరేకంగా, సమైక్య స్ఫూర్తికి విరుద్ధంగా, రాష్ట్రాల హక్కులను కాలరాసే వికసిత్ భారత్ శిక్షా అధిష్ఠాన్ బిల్లు (2025) ను కరీంనగర్ ఎంపీ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ పార్లమెంట్లో వ్యతిరేకించాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ రెడ్డి డిమాండ్ చేస్తూ ఈరోజు ఏఐఎస్ఎఫ్ పక్షాన బహిరంగ లేఖ రాసి, వారికి మెయిల్ ద్వారా లేఖ పంపీయడం జరిగింది..

ఈ సందర్భంగా కసిరెడ్డి మణికంఠ రెడ్డి మాట్లాడుతూ..వికసిత్ భారత్ శిక్షా అధిష్ఠాన్ బిల్లు 2025ను ఏఐఎస్ఎఫ్ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని, ఈ బిల్లు రాజ్యాంగ పరిమితులను ఉల్లంఘిస్తూ, కేంద్ర మరియు రాష్ట్రాల మధ్య ఫెడరల్ (సమాఖ్య) విధానాన్ని బలహీనపరుస్తుంది, సంస్థాగత స్వయం ప్రతిపత్తిని దెబ్బతీస్తుంది. ఉన్నత విద్య యొక్క ప్రజాస్వామ్య మరియు సమగ్ర స్వభావాన్ని ముప్పులోకి తీసుకువస్తూ, విద్యార్థులు, ఉపాధ్యాయుల ప్రజాస్వామ్య హక్కులపై ప్రభావాలను చూపుతుంది.దేశంలో ఉన్నత విద్యారంగ నియంత్రణ సంస్థలైన యూనివర్సిటీ గ్రాండ్ కమిషన్ (U G C), ఆల్ ఇండియా కౌన్సిల్ ఫర్ టెక్నాలజీ ఎడ్యుకేషన్ (AICTE), నేషనల్ కౌన్సిల్ ఫర్ టీచర్ ఎడ్యుకేషన్ (N C T E) స్థానంలో ఒకే ఒక సర్వోన్నత సంస్థగా విబిఎస్ఏ(VBSA) ను ఏర్పాటు చేయాలని ఈ బిల్లు ప్రతిపాదిస్తు విద్య రంగాన్ని నిర్వీర్యం చేసే కుట్రగా ఈ బిల్లు ఉందని,విద్యా నియంత్రణ సంస్థలు కేవలం ప్రభుత్వంలో ఒక భాగంగా మారిపోతాయని, వర్సిటీల స్వయంప్రతిపత్తి (ఇాబ్శీఅశీఎఎ) పూర్తిగా దెబ్బతింటుందని,బిల్లు ద్వారా ఉన్నత విద్యపై రాష్ట్రాలకు ఉన్న హక్కులను కేంద్రం లాక్కుంటోందని, IIT, IIM, NIT, IIIT, IISER కూడా V B S A నియంత్రణలోకి వస్తే విద్యారంగానికి స్వయంకృత ఎక్కడుంటుందని,రాష్ట్ర విశ్వవిద్యాలయాల స్వయం ప్రతిపత్తికి భంగం కలిగించేలా ఈ బిల్లు ప్రతిపాదనలు ఉన్నాయని ఇది పూర్తిగా ప్రభుత్వ విద్యారంగ బలోపేతానికి పూర్తిగా వ్యతిరేకంగా బిల్లు ఉంది. ఇప్పటికే ఈ బిల్లును విపక్ష పార్టీలతోపాటు, బిజెపి కూటమి పార్టీలు కూడా విబిఎస్ఏ బిల్లును వ్యతిరేకించాయని, ప్రతిపాదిత బిల్లులో పై అంశాలను బండి సంజయ్ పరిశీలించి, ప్రభుత్వ విద్యారంగా బలోపేతం కోసంఆ బిల్లును వ్యతిరేకించి పార్లమెంట్ లో చర్చించాలని మణికంఠ రెడ్డి డిమాండ్ చేశారు.

## కరీంనగర్‌లో ఘనంగా ప్రారంభమైన 'త్రిశక్తి సారీస్' చీరల ప్రదర్శన

కరీంనగర్‌లోని భగత్‌నగర్‌లో గల వారాహి బకెట్ హాల్ వేదికగా జ్యోత్స్న ప్రియ మరియు ప్రసన్న ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన "త్రిశక్తి సారీస్" చీరల ఎగ్జిబిషన్ ఘనంగా ప్రారంభమైంది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, కరీంనగర్ నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్, మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు విచ్చేసి ఈ చీరల ప్రదర్శనను ప్రారంభించి చీరలను కొనుగోలు చేయడం జరిగింది.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ 12వ డివిజన్ కార్పొరేటర్ చొప్పరి జయశ్రీ-వేణు , 41వ డివిజన్ కార్పొరేటర్ నాంపల్లి రేణుక-శ్రీనివాస్ , బిజెపి నాయకులు పండుగ నాగరాజు, ఉపేందర్, సాయి తదితరులు పాల్గొన్నారు.




## రామడుగు ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రంలో వైద్య సేవలు మెరుగుపరచాలి




రామడుగు మండల కేంద్రంలోని ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రం, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలను సీపీఎం మండల నాయకత్వంతో కలిసి సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు నరేష్ పటేల్ సందర్శించి అక్కడి సమస్యలను పరిశీలించారు.

ఈ సందర్భంగా నరేష్ పటేల్ మాట్లాడుతూ, రామడుగు, కొత్తపల్లి ఆరోగ్య కేంద్రాలకు ఒకే వైద్యాధికారి విధులు నిర్వహించడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఒకే వైద్యాధికారి రెండు ఆరోగ్య కేంద్రాల బాధ్యతలు నిర్వర్తించాల్సి రావడంతో రామడుగు ఆరోగ్య కేంద్రంలో వైద్య సేవలు సక్రమంగా అందడం లేదని, అత్యవసర చికిత్స కోసం వచ్చే రోగులు వేచి ఉండాల్సిన పరిస్థితి నెలకొందని తెలిపారు.

రామడుగు మండల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలంటే వెంటనే ఈ ఆరోగ్య కేంద్రానికి పూర్తి స్థాయి శాశ్వత వైద్యాధికారిని నియమించాలని, అవసరమైన వైద్య సిబ్బంది, మందులు, ప్రయోగశాల సౌకర్యాలు, ఇతర మౌలిక వసతులు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అనంతరం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలను పరిశీలించిన నరేష్ పటేల్, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ఉపాధ్యాయుల ఖాళీలను భర్తీ చేయాలని, తాగునీరు, మరుగుదొడ్లు, తరగతి గదులు, ఫర్నిచర్ వంటి మౌలిక వసతులను మెరుగుపరచాలని ప్రభుత్వాన్ని కోరారు.ప్రజల ఆరోగ్యం, విద్య పట్ల ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిని వీడి తక్షణమే సమస్యలను పరిష్కరించాలని, లేనిపక్షంలో సీపీఎం ఆధ్వర్యంలో ప్రజలను సమీకరించి ఆందోళనలు నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ప్రభాకర్ నాయకులు శేఖర్,రాజు,శ్రీనివాసులు, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ విద్యార్థుల జిల్లా కోర్ట్ క్షేత్ర పర్యటన



**జనసైన్యం సిటి**

విద్యార్థులకు క్షేత్ర పర్యటన ద్వారా విషయాల పట్ల విస్తృతమైన అవగాహన వస్తుందని మరియు పట్టు సాధించవచ్చని పాఠశాల నిర్వాహకులు 8 & 9 విద్యార్థులు అంతర్జాతీయ న్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కోర్టుకు బయలుదేరిన ముందు వారితో ముఖాముఖి ఏర్పాటు చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి జిల్లాలో కోర్టులు ప్రజలకు న్యాయం అందజేయడానికి ఉంటాయని మరియు అన్ని వర్గాల ప్రజలకు సేవలు అందిస్తుందని ప్రధానంగా సామాజిక న్యాయం పై దృష్టి పెరుగుతుందని వారు చెప్పారు. విద్యార్థులకు సామాజిక అవగాహనతో పాటు ప్రధానంగా వివిధ సామాజిక అంశాల పట్ల విస్తృతమైన అవగాహన కల్పిస్తుందని మరియు దానికి సంబంధించినటువంటి పలు విధివిధానాలను తెలియపరుస్తుందని వారు చెప్పారు. క్షేత్ర పర్యటనల ద్వారా విషయాలు చాలా సులభంగా అర్థమవుతాయని మరియు విద్యార్థులను చాలా లాభాలు చేకూరుతాయని చెప్పారు. ప్రధానంగా విషయాల పట్ల అనుభవం వస్తుందని అభిప్రాయపడ్డారు. నేడు ప్రపంచ న్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులను జిల్లా కోర్టుకు పంపడం జరిగిందని మరియు కోర్టులోని న్యాయవాదులను అందరిని పలకరించి ప్రపంచ న్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగిందని వారు చెప్పారు. ప్రధానంగా ప్రతి ఒక్కరు న్యాయానికై పోరాడాలని మరియు అన్యాయాన్ని శిక్షించబడాలని వారు అభిప్రాయపడ్డారు.. ప్రపంచ న్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని మన దేశంలోనే కాకుండా యావత్ ప్రపంచంలో అనేక సామాజిక కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని వారు చెప్పారు. వేడుకలలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించినటువంటి చక్కటి సామాజిక కార్యక్రమాలు ఆలోచింపచేసాయి. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు గడ్డం లక్ష్మణ్ , ప్రధాన కార్యదర్శి కిరణ్ కుమార్ , ఉపాధ్యక్షులు మంద శివకుమార్ , బార్ అసోసియేషన్ సభ్యులు, పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు ఢ విద్యార్థులు పాల్గొన్నారు.

# బ్రహ్మర్షి పత్రీజీ సినిమా ఆదరించాలి




ద్యాన గురువు బ్రహ్మర్షి పత్రీజీ సినిమాను ఆదరించాలని తెలంగాణ సినీ నిర్మాత భరత్ కుమార్ అంకతి అన్నారు. జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండల కేంద్రం లో శనివారం పిరమిడ్ స్పిరిచ్యువల్ సొసైటీ ద్యాన పిరమిడ్ మాసర్స్ తో కలిసి ఎర్పాటు చేసిన మీడియా సమావేశంలో భరత్ కుమార్ మాట్లాడుతూ ద్యాన గురువు సుబాష్ పత్రిజీ బ్రహ్మర్షి పత్రీజీ సినిమా ను తెరకెక్కిస్తున్న దర్శకుడు, నిర్మాత అండగా ఉండేదుకు ప్రజలు సహకరించాలని, అదివారం విడుదల అవుతున్న సినిమా ను అదరించాలని,మన ప్రాతంలో మెట్ పల్లి సాయికృష్ణ తియెటర్ లో ఉదయం 8-గంటలకు షో ప్రారంభం అవుతుందని ప్రజలు విక్షించి ధ్యాన ప్రస్థాన మహర్షి సుభాష్ పత్రిజీ జీవిత చరిత్ర ఆధారంగా రూపొందుతున్న సినిమాను ప్రతి ఒక్కరూ ఆదరించి విజయవంతం చేయాలని,ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మందికి ధ్యాన యొక్క గొప్పతనాన్ని పరిచయం చేసి, గురువుల చరిత్రలను తెలుసుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత. వారి జీవితాలు, బోధనలు, సమాజానికి చేసిన సేవలు నేటి తరానికి స్ఫూర్తిదాయకం. అలాంటి మహనీయుల సందేశాలను తెలుసుకొని ఆచరించడం ద్వారా మంచి సమాజ నిర్మాణానికి తోడ్పడవచ్చు.

అలాగే, చిన్న సినిమాలను ఆదరించి వీక్షించడం ద్వారా కొత్త ప్రతిభకు ప్రోత్సాహం అందించవచ్చు. నూతన దర్శకులు, నటీనటులు, సాంకేతిక నిపుణుల కృషిని గౌరవించి మంచి చిత్రాలను విజయవంతం చేయడం ప్రేక్షకుల బాధ్యత. ప్రేమ, భావోద్వేగాలు, కుటుంబ విలువల నేపథ్యంలో రూపొందిన ఈ చిత్రాన్ని అందరూ ఆదరించి వీక్షించి విజయవంతం చేయాలన్నారు. ఈకార్యక్రమంలో సినిమా నటులు అరె రమేష్, కోటగిరి అశోక్, పిరమిడ్ మాస్టర్లు కోబ్బజి లక్ష్మి నర్సయ్య, గుమ్మాల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్ కార్పోరేషన్‌లో సిటీ బస్సులు నడపాలని మంత్రి పొన్నం ప్రభాకర్‌కు వినతిపత్రం

### వైద్యుల అంజన్ కుమార్ కార్పొరేటర్ అధ్యక్షులు కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ కమిటీ

కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలో ప్రజా రవాణా సౌకర్యాన్ని మెరుగుపరిచేందుకు గాను హైదరాబాద్ సెక్రటేరియట్‌లో గౌరవనీయులైన రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి శ్రీ పొన్నం ప్రభాకర్ గారిని కలిసి వినతిపత్రం అందజేయడం జరిగింది. వినతిపత్రంలో కరీంనగర్ నగరం దినదినాభివృద్ధి చెందుతుందని, ప్రస్తుతం 6 లక్షల జనాభా కలిగిన కార్పొరేషన్ పరిధిలో 3 వైద్య కళాశాలలు, ఒక శాతవాహన విశ్వవిద్యాలయం ఉన్నాయని, ఇటీవల 14 గ్రామాలు విలీనం అయ్యాయని పేర్కొన్నాం. విద్యార్థులు, రోగులు, ఉద్యోగులు మరియు సామాన్య ప్రజలు ప్రభుత్వ బస్సు సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ప్రైవేట్ వాహనాలపై ఆధారపడటం వల్ల ఆర్థిక భారం పడుతుందని మంత్రి గారి దృష్టికి తీసుకువచ్చాం.
కావున కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలో సిటీ బస్సు సర్వీసులను వెంటనే మంజూరు చేయాలని కోరాం. ఇది ముఖ్యంగా విద్యార్థులకు మరియు పేద ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని వివరించాం. మంత్రి గారు సానుకూలంగా స్పందించి అధికారులతో మాట్లాడి త్వరలో నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ సాయిని తిరుపతి మండల కాంగ్రెస్ అధ్యక్షులు కామిరెడ్డి రామ్ రెడ్డి గారు పెంట శేఖర్ పాల్గొన్నారు.




# ప్రపంచవ్యాప్తంగా అత్యంత ప్రజాదరణ పొందిన క్రీడ ఫుట్‌బాల్

ఆచార్య : మధుసూదన్ రెడ్డి బుర్ర

**(జూలై 19న "జాతీయ ఫుట్‌బాల్ దినోత్సవం" సందర్భంగా)**



2026 ఫిఫా ప్రపంచ కప్ ప్రపంచవ్యాప్త క్రీడాభిమానులను ఉర్రూతలూగిస్తున్నది. ఫైనల్ మ్యాచ్ జూలై 19, 2026న అమెరికాలోని న్యూజెర్సీలో డిఫెండింగ్ ఛాంపియన్ అర్జెంటీనా, యూరోపియన్ ఛాంపియన్ స్పెయిన్ మధ్య జరగనుంది. ఫుట్‌బాల్ సంచలనం మెస్సీ అభిమానులు ఆనందంతో ఉప్పొంగిపోతున్నారు. నిన్నటి "క్రిస్టియన్ రొనాల్డో", నేటి "లియోనెల్ మెస్సీ" ఫుట్‌బాల్ చరిత్రలో అత్యంత ఘనత సాధించిన ఇద్దరు ఆటగాళ్ళు. రొనాల్డో 970కి పైగా అధికారిక గోల్స్ చేసి అగ్రస్థానంలో ఉండగా, మెస్సీ ఇప్పటివరకు 919 గోల్స్ సాధించి కొనసాగుతున్నాడు. ఈ ఇద్దరు ఫుట్‌బాల్ ఆటగాళ్లను ఫుట్‌బాల్ అభిమానులు దేవుళ్ళుగా భావిస్తారు. లియోనెల్ మెస్సీని ప్రపంచవ్యాప్తంగా ఉన్న అభిమానులు ఎంతో ఆప్యాయంగా "లా పుల్గా (ది ఫ్లీ)", "లా పుల్గా అటోమికా (ది అటామిక్ ఫ్లీ)", "ది +ూాాు (గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్ టైమ్స్)" అని పిలుస్తారు. మెస్సీకి ఉన్న కోట్ల అభిమానులు, క్లబ్‌లు, జట్లు, ప్రేమికులు ఇప్పటి వరకు 700కి పైగా ముద్దు పేర్లు పెట్టారు.

**జాతీయ ఫుట్‌బాల్ దినోత్సవం:**

అమెరికా వ్యాప్తంగా క్రీడా, సాంస్కృతిక జీవితంలో అమెరికన్ ఫుట్‌బాల్ పోషిస్తున్న అపారమైన పాత్రను వేడుకగా జరుపుకోవడానికి, "జాతీయ ఫుట్‌బాల్ దినోత్సవం" 2026 జూలై 19, ఆదివారం నాడు జరుగుతుంది. ఈ రోజును వివిధ దేశాల క్రీడాభిమానులు, క్రీడా సంఘాలు అనధికారికంగా నిర్వహిస్తాయి. ఇది అమెరికన్ శరదృతువు వారాంతాల క్రీడగా పేరొందింది. ఫుట్‌బాల్ ఆటగాళ్లు, మద్దతుదారుల మధ్య పెంపొందించే సామూహిక భావనకు నివాళి అర్పించడం జరుగుతోంది. జాతీయ ఫుట్‌బాల్ దినోత్సవానికి ప్రాముఖ్యత పెరగడానికి కారణంగా ఉమ్మడి సంస్కృతిని, గెమ్ చుట్టూ ఏర్పడిన స్నేహాన్ని, ఈ క్రీడ యువ ఆటగాళ్లకు నేర్పే క్రమశిక్షణ, జట్టు స్ఫూర్తిని చాటడమని తెలుసుకోవాలి.

**ఫుట్‌బాల్ క్రీడ యొక్క మూలం :**

స్థానిక ఫుట్‌బాల్ మ్యాచ్‌లను నిర్వహించడం, ఆట యొక్క అందాన్ని ప్రతిబింబించే కంటెంట్‌ను సృష్టించడం, ఆటగాళ్లకు, మద్దతుదారులకు పార్టీ ఇవ్వడం వంటి కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా జాతీయ ఫుట్‌బాల్ దినోత్సవాన్ని పాటించవచ్చు. "అమెరికన్ ఫుట్‌బాల్ పితామహుడు" అని పిలువబడే "వాల్టర్ క్యాంప్" (1859 - 1925), యేల్ విశ్వవిద్యాలయ అథ్లెటే కాకుండా కోచ్ కూడా. ఈ ఆట యొక్క అనేక ప్రాథమిక నియమాలకు ఈయన మార్గదర్శకత్వం వహించారు. 1800లలో, రగ్బీ, సాకర్ రెండూ ఆటలు అమెరికన్ ఫుట్‌బాల్‌కు మార్గం సుగమం చేశాయి, కానీ దీనిని 'గ్రిడైరన్' లేదా 'అమెరికన్ ఫుట్‌బాల్' అని కూడా పిలుస్తున్నారు.

**భారతదేశంలో ఫుట్‌బాల్ క్రీడ:**

"ఆల్ ఇండియా ఫుట్‌బాల్ ఫెడరేషన్" ఆధ్వర్యంలో, భారతదేశంలో ఈ క్రీడ స్థానిక స్థాయి నుండి అంతర్జాతీయ ర్యాంకింగ్‌ల వరకు, క్షేత్రస్థాయి భాగస్వామ్యం మరియు యువత అభివృద్ధిలో గణనీయమైన పెరుగుదలను చూస్తోంది. 2024 సర్వే ప్రకారం, భారతదేశ జనాభాలో 21 శాతం మంది, అంటే 30.5 కోట్ల మంది భారతీయులు ఫుట్‌బాల్ అభిమానులుగా ఉన్నారు. అస్సాం, గోవా, కర్ణాటక, తమిళనాడు, కేరళ, మణిపూర్, మేఘాలయ, నాగాలాండ్ మరియు పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలలో ఇది ఒక ప్రధాన క్రీడ.

క్రీడలు శారీరక దృఢత్వాన్ని పెంచుతూ, మానసిక వికాసానికి దోహదపడతాయి. మైదాన క్రీడలు ప్రతి ఒక్కరూ నేర్చుకోవాలి. శారీరక దృఢత్వం ఉన్న దేహంలో చురుకైన మెదడు ఉంటుందని తెలుసుకుందాం. ఫుట్‌భాల్ లాంటి క్రీడలతో శారీరక దృఢత్వం పెరగడం, జట్టు స్ఫూర్తి అలవడడం, క్రీడా స్ఫూర్తి మరింత బలోపేతం కావడం, జాతీయ భావన పెరగడం, పేరు ప్రఖ్యాతులు పొందడం, ఆర్థిక ఉద్యోగాల్లో రాణించడం లాంటి ప్రయోజనాలు ఉంటాయని గమనించి నేటి యువత వీడియో గేమ్స్ కాకుండా అవుట్‌డోర్ గేమ్స్ పట్ల మక్కువ పెంచుకోవాలి. రేపటి తరానికి ఆరోగ్యకరమైన జీవనశైలిని అందించాలి.

## తెలంగాణ ఎన్జీవోల సంఘం కరీంనగర్ జిల్లా ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశం నిర్వహణ



**జనసైన్యం సిటి**

తెలంగాణ ఎన్జీవోల సంఘం కరీంనగర్ జిల్లా ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశం ఈరోజు స్థానిక టీఎన్జీవోల సంఘ భవనంలో జిల్లా అధ్యక్షులు శ్రీ దారం శ్రీనివాస్ రెడ్డి గారి అధ్యక్షతన ఘనంగా నిర్వహించబడింది. ఈ సమావేశంలో ఉద్యోగుల సంక్షేమం, పెండింగ్ సమస్యలు, ప్రభుత్వ సంక్షేమ చర్యలు తదితర పలు ముఖ్యమైన అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ అనుముల రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ, ప్రమాదవశాత్తు మరణించిన ఉద్యోగుల కుటుంబాలకు గుర్తింపు పొందిన బ్యాంకుల ద్వారా రూ. 1.20 కోట్ల ప్రమాద బీమా సౌకర్యం కల్పించే చర్యలు చేపట్టడం, అలాగే ఉద్యోగులందరికీ హెల్త్ కార్డులు అందుబాటులోకి తీసుకురావడం పట్ల తెలంగాణ ఎన్జీవోల సంఘం కరీంనగర్ జిల్లా తరఫున హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా హెల్త్ కార్డు అమలులో మరింత మెరుగుదల అవసరమని సమావేశం అభిప్రాయపడింది. హెల్త్ కార్డు ద్వారా ఆసుపత్రుల్లో చేరే (ఇన్‌పేషెంట్) సేవలతో పాటు, ఔట్‌పేషెంట్ సేవలను కూడా సమర్థవంతంగా అమలు చేయాలని, వైద్యులు సూచించిన ప్రిస్క్రిప్షన్ ఆధారంగా అవసరమైన బ్రాండెడ్ మందులను ఉద్యోగులకు అందించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు ఇటీవల తెలంగాణ ఎన్జీవోల సంఘం నుంచి ఇతర జిల్లాలకు బదిలీపై వెళ్లిన సంఘ నాయకులు, సభ్యులను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. వారు తమ విధుల్లో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షిస్తూ, సంఘానికి అందించిన సేవలకు కృతజ్ఞతలు తెలియజేసి శుభాకాంక్షలు అందించారు. అలాగే ఉద్యోగులకు సంబంధించిన పెండింగ్ బిల్లులు, పెండింగ్ డీఏలు, పీఆర్సీ, ఇతర ఆర్థిక, సేవా సంబంధిత సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం సానుకూల దృక్పథంతో ఉందని సమావేశం అభిప్రాయపడింది. రాబోయే రోజుల్లో ఉద్యోగుల సమస్యలన్నీ దశలవారీగా పరిష్కారమవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఉద్యోగుల సంక్షేమం, హక్కుల పరిరక్షణ, ప్రభుత్వంతో సమన్వయం వంటి అంశాల్లో తెలంగాణ ఎన్జీవోల సంఘం ఎల్లప్పుడూ ముందుండి పనిచేస్తుందని సమావేశంలో నాయకులు స్పష్టం చేశారు. అదేవిధంగా తెలంగాణ ఉద్యోగుల గొంతుకగా నిలుస్తున్న " ఉద్యోగుల గోంతుక" పత్రిక బలోపేతం కోసం ప్రతి కార్యవర్గ సభ్యుడు తప్పనిసరిగా రూ. 5,000/- లైఫ్‌టైమ్ మెంబర్‌షిప్ పొందాలని కోరారు. అలాగే రూ. 2,000/- మెంబర్‌షిప్ తీసుకున్న సభ్యులకు మూడు సంవత్సరాల పాటు పత్రికను అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా అన్ని శాఖల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు తమ తమ విభాగాల్లోని ఉద్యోగులతో సభ్యత్వ నమోదు చేపట్టి, తాము కూడా తప్పనిసరిగా మెంబర్‌షిప్ పొందాలని సమావేశంలో విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల హెల్త్ కార్డుల అమలు, ప్రమాద బీమా సౌకర్యం కల్పించడంలో విశేష కృషి చేసి, ప్రభుత్వంతో నిరంతరం చర్చలు జరిపి ఉద్యోగుల ప్రయోజనాలను కాపాడేందుకు కీలక పాత్ర పోషించిన తెలంగాణ రాష్ట్ర ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ శ్రీ మారం జగదీశ్వర్ కి మరియు ప్రధాన కార్యదర్శి శ్రీ ముజీబ్ హుస్సేన్ కి తెలంగాణ ఎన్జీవోల సంఘం కరీంనగర్ జిల్లా తరఫున సమావేశం ఏకగ్రీవంగా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసింది. ఈ కార్యక్రమంలో టిఎన్జీవోల జిల్లా సంఘం కార్యదర్శి సంగేం లక్ష్మణరావు జిల్లా కోశాధికారి ముప్పిడి కిరణ్ కుమార్ రెడ్డి మహిళా చైర్ పర్సన్ ఇరుమల్ల శారద పట్టణ అధ్యక్షులు మారుపాక రాజేష్ భరద్వాజ్ తిమ్మాపూర్ అధ్యక్షులు పోలు కిషన్ గంగాధర అధ్యక్షులు కామ సతీష్ మరియు కార్యదర్శి గిరిధర్ రావు జిల్లా నాయకులు గంగారపు రమేష్ గౌడ్ ఓంటెల ప్రసాద్ రెడ్డి భీం రావ్ నగేష్ గౌడ్ శంకర్ యాదవ్ సుధాకర్ రెడ్డి కయ్యం శ్రీనివాస్ దోంత రాజు సునీత శైలజ సుస్మిత విజయ లక్ష్మి కరుణ అస్గర్ అలీ లవకుమార్ శంషుద్దీన్ బల్బీర్ సింగ్ కమలాకర్ రూరల్ కార్యదర్శి కొమ్మేర శ్రీనివాస్ రెడ్డి నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు కోట రామస్వామి కార్యదర్శి శంకర్ మొగ్రి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# నీలోకి నువ్వు



బతుకంతా ఓ వెతుకులాటలు
చిన్నతనంలో ఆనందాల ఆటలు
యవ్వనంలో విజయాల వేటలు
వృద్ధాప్యంలో మనశ్శాంతి కరువు
నరుడికి లేదెపుడూ సంతృప్తి బాట
కుచించుకుపోతున్న జీవన హద్దులు !
మనిషికెపుడూ లేదు కదా విశ్రాంతి
పక్కోళ్ల విషయాల్లోఅతిగా దూరడం
ఈర్ష్య అసూయ చెదలు పట్టడం
అనైతిక ఆలోచనల దుమారం
బయటి ప్రపంచమే బాధాకరం
రణగొణ ధ్వనుల హాహాకారాలు
పేదరికం, పేరు, ఖ్యాతి, కష్టాల..
కంచెలో బంధీ అయిన జీవితం !ద
సూర్యుడు నిశ్శబ్దంగా ఉదయిస్తాడు
చంద్రుడు మౌనంగా వెన్నెల పంచుతాడు
మొగ్గ నిశ్శబ్దంగా పువ్వుగా వికసిస్తుంది
విత్తనం శబ్దం లేకుండా మొలకెత్తుతుంది
చెట్టు మౌనంగా కాయలు, పండ్లు ఇస్తుంది
పెన్ను మౌనంగా తలరాత సవరిస్తుంది
ఆ మౌనమే మనిషికి కడు కరువైయ్యింది !
గత జ్ఞాపకాల చేదు నిజాల మూటలు
భవిష్యత్తు గూర్చి అపజయ భయాలు
నెరవేరని అసంఖ్యాక కళల ఊసులు
ఎవరికీ చెప్పుకోలేని బాధల ముళ్లు
ఆకలి నేర్పిన అనంత జీవిత పాఠాలు
తీరికేలేని ఎడతెగని వెతుకులాటలు
పుస్తకాలు, ప్రవచనాల్లో దొరకని జవాబులు !
బయటి ప్రపంచ శబ్దాల ముసుగులో..
జీవితంలో కరువైన ఆత్మ విమర్శలు
నాలోకి తొంగి చూసే క్షణాలే కరువు
నా బలహీనతల చిట్టా విప్పని లేదు
బలాల బలగాలను గుర్తించనే లేదు
అసలు నేనెవరో నాకే తెలియడం లేదు
నా అంతరం స్వరం వినే టైమ్ లేదు !
మౌనంగా ఉంటేనే మదిలోకి దూరొచ్చు
నాతో నేను అనుసంధానం కావచ్చు
లోపాల్ని సవరించుకొని బయటపడొచ్చు
బలాలకు కందెన పూసి పెంచుకోవచ్చు
వ్యక్తిత్వ మచ్చలను తొలగించుకోవచ్చు
వ్యక్తిత్వ వికాసం వైపు అడుగులు వేయొచ్చు
గొప్ప మార్పులకు మౌనమే సాక్ష్యి కావచ్చు !
అనుదినం మనతో మనం గడుపుదాం
మనలోని తప్పులను సవరించుకుందాం
సన్మార్గం వైపు ధైర్యంగా కవాతులు చేద్దాం
చేరాల్సిన విజయ శిఖరాలను చేరుదాం
నాలోని నన్ను తట్టి లేపి జయం పొందుదాం
నిశ్శబ్దమే బలమైన ఆయుధమని భావిద్దాం
ఆత్మ పరిశీలనకు సముచిత ఆస్కారం ఇద్దాం !

మధుపాళీ

## శ్రీ సరస్వతీ శిశు మందిర్ కరీంనగర్ పాఠశాలలో ఘనంగా ఆషాడ మాసం బోనాలు



**జనసైన్యం సిటి**

శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఇ. మీ హైస్కూల్, కరీంనగర్‌లో ఆషాఢ మాసపు ముందస్తు బోనాల వేడుకలను శనివారం భక్తిశ్రద్ధలతో, సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. విద్యార్థినులు సంప్రదాయ దుస్తుల్లో అలంకరించుకొని తలపై బోనం ఎత్తుకొని, విద్యార్థులు పోతు రాజుల వేష ధారణలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణం పూలతోరణాలు, మామిడి ఆకులతో అందంగా అలంకరించబడింది. పాఠశాల ప్రదానాచార్యులు మోర రణధీర్ బోనాల పండుగ విశిష్టతను, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని, అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఇంజనీర్ కోల అన్నారెడ్డి, ఎలగందుల సత్యనారాయణ, గట్టు శ్రీనివాస్ మరియు ఆచార్యుల బృందం ఉత్సాహంగా పాల్గొని వేడుకను విజయవంతం చేశారు.



## ఆల్ఫోర్స్ మహిళా డిగ్రీ , పీజీ కళాశాలలో యూపీఎస్సీ- ఐఏఎస్ అవగాహన సదస్సు







**జనసైన్యం సిటి**

ఆల్ఫోర్స్ మహిళా డిగ్రీ & పీజీ కళాశాల, కరీంనగర్ ఆధ్వర్యంలో, హైదరాబాద్‌కు చెందిన అమిగోస్ ఐఏఎస్ అకాడమీ సహకారంతో విద్యార్థినులకు యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ - ఐఏఎస్, ఐపీఎస్ తదితర అఖిల భారత సర్వీసులపై అవగాహన సదస్సు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షులు గా గా కళాశాల కరెస్పాండెంట్ శ్రీ వి రవీందర్ రెడ్డి వ్యవహరించారు. ముఖ్య అతిథి గా అమిగోస్ అకడమిక్ డైరెక్టర్ శ్రీ మధుసూదన్ గారు, విశిష్ట అతిథి గా రిటైర్డ్ ఐపీఎస్ అధికారి శ్రీ G.H.P రాజు గారు మరియు అతిథి గా అమిగోస్ అకాడమీ ట్రైనర్ శ్రీ వినీల్ రెడ్డి విచ్చేశారు .అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి లాంఛనంగా కార్యక్రమం ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ శ్రీ వి. రవీందర్ రెడ్డి మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంత విద్యార్థులకు సరైన మార్గదర్శకత్వం, శిక్షణ అందిస్తే వారు కూడా అత్యున్నత స్థాయికి చేరుకోగలరని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ట్రైనింగ్ మరియు ప్లేస్మెంట్ కార్యక్రమాలు, క్యాట్ ,మ్యాట్,జిమ్యాట్ వంటి వివిధ రకాల పోటీ పరీక్షల ప్రత్యేక శిక్షణ కార్యక్రమాల తో పాటు ఈ సంవత్సరం నుండి UPSC కోచింగ్ ప్రారంభిస్తున్నామని తెలిపారు. ప్రతిభ ఉన్న విద్యార్థులను గుర్తించి, వారికి అవసరమైన ప్రోత్సాహం, శిక్షణ అందిస్తూ పోటీ పరీక్షల్లో విజయం సాధించేలా తీర్చిదిద్దడమే ఆల్ఫోర్స్ లక్ష్యమని పేర్కొన్నారు. శ్రీ వినీల్ రెడ్డి మాట్లాడుతూ, ప్రతి విద్యార్థి తన భవిష్యత్తు కోసం ఒక ఉన్నతమైన ఉద్యోగాన్ని సాధించాలని కలలు కనాలని సూచించారు. ప్రైవేట్ ఉద్యోగాలు, ప్రభుత్వ ఉద్యోగాల మధ్య ఉన్న వ్యత్యాసాన్ని వివరిస్తూ, IAS, IPS వంటి అఖిల భారత సర్వీసులు ప్రజలకు ప్రత్యక్షంగా సేవ చేయడంతో పాటు దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషించే గొప్ప అవకాశాన్ని కల్పిస్తాయని అన్నారు. రైతుబంధు వంటి ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు సమర్థవంతంగా చేరడంలో పరిపాలనా అధికారుల పాత్ర ఎంతో కీలకమని తెలిపారు. సివిల్ సర్వీసెస్ ద్వారా ప్రజలకు, సమాజానికి, దేశానికి సేవ చేసే గొప్ప అవకాశం లభిస్తుందని పేర్కొన్నారు.

శ్రీ మధుసూదన్ మాట్లాడుతూ, “వైఫల్యాలే విజయానికి మెట్లు” అని, ప్రతి అపజయం నుంచి పాఠాలు నేర్చుకొని మరింత పట్టుదలతో ముందుకు సాగాలని విద్యార్థులకు సూచించారు. సివిల్ సర్వీసెస్ వంటి అత్యున్నత లక్ష్యాలను సాధించాలనుకునే విద్యార్థులు డిగ్రీ స్థాయి నుంచే బలమైన ఫౌండేషన్ ఏర్పరచుకొని, ప్రణాళికాబద్ధంగా సిద్ధమైతే విజయం సాధించవచ్చని తెలిపారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న అమిగోస్ ఐఏఎస్ చీఫ్ అడ్వైజర్, 1993 బ్యాచ్ అస్సాం--మేఘాలయ కేడర్‌కు చెందిన రిటైర్డ్ ఐపీఎస్ అధికారి శ్రీ జి. హెచ్. పి. రాజు విద్యార్థినులకు సివిల్ సర్వీసెస్ పరీక్షా విధానం, సిలబస్, ప్రిపరేషన్ స్ట్రాటజీ, కరెంట్ అఫైర్స్, నెగటివ్ మార్కింగ్ తదితర అంశాలపై సమగ్ర అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన పంచభూతాలైన నీరు, అగ్ని, గాలి, నేల, ఆకాశం గురించి ప్రస్తావిస్తూ, అగ్ని స్వచ్ఛతకు ప్రతీకగా నిలుస్తుందని, అదే విధంగా సివిల్ సర్వెంట్ కూడా నిజాయితీ, నిబద్ధతతో పనిచేయాలని సూచించారు. డబ్బు, అధికారం వంటి ప్రభావాలకు లొంగకుండా విలువలు, నైతికతతో ప్రజాసేవ చేయడమే నిజమైన సివిల్ సర్వెంట్ లక్షణమని పేర్కొన్నారు.

సివిల్ సర్వీసెస్ ప్రయాణం సుదీర్ఘమైనదని, అందుకు స్పష్టమైన భవిష్యత్ లక్ష్యం, తపన, స్వీయ క్రమశిక్షణ, శారీరక దృఢత్వం, నిరంతర సాధన, స్థిరత్వం (Consistency) అత్యంత అవసరమని వివరించారు. “ఈ సుదీర్ఘ ప్రయాణానికి మీరు సిద్ధంగా ఉన్నారా?” అంటూ విద్యార్థులను ప్రశ్నించి వారిలో స్ఫూర్తిని నింపారు. ఇతరులతో పోల్చుకోవడం కాకుండా తమతో తామే పోటీపడే స్వభావం (Self Competition) పెంపొందించుకోవాలని సూచించారు. విద్యార్థులకు చదువుతో పాటు మంచి హాబీలు ఉండాలని, వాటిని వ్యక్తిత్వ వికాసానికి ఉపయోగపడేలా అభివృద్ధి చేసుకోవాలని తెలిపారు. ౹ావతీంశీఖుశ్రీఙఎ కంటే Character ఎంతో ముఖ్యమని పేర్కొంటూ, సమస్యలను విశ్లేషించి పరిష్కరించే Problem Solving Skills పెంపొందించుకోవాలని సూచించారు.

ముఖ్యంగా విద్యార్థులు రచనా నైపుణ్యాన్ని (Art of Writing) అలవర్చుకోవాలని శ్రీ జి.హెచ్.పి. రాజు సూచించారు. కేవలం చదవడానికే పరిమితం కాకుండా చదివిన అంశాలను రాస్తూ సాధన చేయడం ఎంతో ముఖ్యమని తెలిపారు. “Writing makes your presentation exactµ’ అంటూ సివిల్ సర్వీసెస్ మెయిన్స్ పరీక్షలో సమాధానాలను కచ్చితంగా, ప్రభావవంతంగా ప్రజెంట్ చేయడంలో నిరంతర రచనా సాధన కీలకమని వివరించారు. Consistencyతో చేసే నిరంతర కృషే విజయానికి మూలమని విద్యార్థులకు తెలియజేశారు. అనంతరం నిర్వహించిన విద్యార్థులతో ముఖాముఖి (Interaction) కార్యక్రమంలో సివిల్ సర్వీసెస్ ప్రిపరేషన్, పరీక్షా విధానం, సిలబస్, కరెంట్ అఫైర్స్, కెరీర్ లక్ష్యాలు తదితర అంశాలపై విద్యార్థినులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు. IAS, IPS, IFS వంటి సర్వీసుల గొప్పతనాన్ని వివరిస్తూ, సివిల్ సర్వీసెస్‌ను కేవలం ఒక ఉద్యోగంగా కాకుండా ప్రజలకు సేవ చేసే బాధ్యతగా, దేశ నిర్మాణంలో భాగస్వాములయ్యే గొప్ప అవకాశంగా చూడాలని పిలుపునిచ్చారు. “పెద్ద కలలు కనండి... స్పష్టమైన లక్ష్యాన్ని నిర్దేశించుకోండి... స్వీయ క్రమశిక్షణతో నిరంతరం శ్రమించండి... వైఫల్యాల నుంచి నేర్చుకుంటూ స్థిరంగా ముందుకు సాగండి... విజయం తప్పక మీ సొంతమవుతుంది” అనే స్ఫూర్తిదాయక సందేశంతో కార్యక్రమం విద్యార్థినుల్లో సివిల్ సర్వీసెస్ పట్ల నూతన ఉత్సాహాన్ని, ఆత్మవిశ్వాసాన్ని నింపింది. ఆద్యంతం ఆసక్తికరశీ గా ఈ కార్యక్రమానికి కళాశాల కరెస్పాండెంట్ శ్రీ వి రవీందర్ రెడ్డి గారితో పాటు ముఖ్య అతిథి మధుసూదన్ ,విశిష్ట అతిథి రిటైర్డ్ ఐపీఎస్ అధికారి శ్రీ జి. హెచ్. పి రాజు, శ్రీ వినీల్ రెడ్డి మరియు ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపల్, అధ్యాపక బృందంతో పాటు కళాశాల విద్యార్థినులు పాల్గొన్నారు..

## ఈ నెల 19వ తేదీన శుభమస్తు ఈవెంట్స్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి డాన్స్ పోటీలు



**జనసైన్యం సిటి**
మిలీనియం డాన్స్ అకాడమీ 26 వసంతాలు దిగ్విజయంగా పూర్తిచేసుకున్న సందర్భంగా, కరీంనగర్ లోని కళాభారతి వేదికగా శ్రీ శుభమస్తు ఈవెంట్స్ ఆధ్వర్యంలో కళా వేడుకలు నిర్వహించనున్నారు. ఈ మెగా ఈవెంట్ కు హాజరుకావాల్సిందిగా కోరుతూ శ్రీ శుభమస్తు ఈవెంట్స్ నిర్వాహకులు మిలీనియం శ్రీనివాస్ మరియు వారి బృందం బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి, కరీంనగర్ నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావుని మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా ఈవెంట్ ఆర్గనైజర్ మిలీనియం శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర స్థాయి డాన్స్ పోటీలు, ట్రెడిషనల్ ఫ్యాషన్ షో, మరియు ప్రతిష్టాత్మక 'కరీంనగర్ మెగాస్టార్ ఐకాన్ అవార్డ్స్' ప్రదానోత్సవ వేడుకలను భార్య ఎత్తున నిర్వహించనున్నారు. ఉత్సాహభరితమైన కళాకారుల నృత్య ప్రదర్శనలు ఈ వేడుకకు ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి. ఈ వేడుకలకు యూట్యూబ్ షార్ట్ ఫిల్మ్ యాక్టర్స్, డైరెక్టర్స్, ఫోక్ సాంగ్స్ ఇండస్ట్రీకి చెందిన కళాకారులు, మరియు ప్రముఖ పాటల రచయితలు ఈ కార్యక్రమానికి హాజరై సందడి చేయనున్నారు అని తెలిపారు.

## భూ బకాసురుల నుండి ఎర్రకుంట ,కర్ణల కుంటను కాపాడండి



**జనసైన్యం సిటి**
భూ బకాసురుల కబ్జా నుండి ఎర్రకుంట కర్ణాలకుంటను కాపాడాలని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సుంకరి సంపత్ అధికార యంత్రాంగాన్ని డిమాండ్ చేశారు. ఈరోజు స్థానిక తహసీల్దార్ విజయ్ కుమార్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెంజర్ల గ్రామ శివారులో గల ఎర్రకుంట కర్నాల లకుంట భూ బకాసురుల చేతిలో కబ్జా గురవుతుంది. సర్వే నెంబర్ 670 లో 4 ఎకరాల 26 గుంటలు సర్వేనెంబర్ 664లో 6ఎకరాల 14 గుంటలు. సర్వేనెంబర్ 66 లో 24 గంటల ప్రభుత్వ భూమి కలదు. దీన్ని కొద్దిమంది భూ బకాసురులు అక్రమంగా ఆక్రమించి చెరువులోని మట్టి జెసిపి లతో తీసి దర్జాగా ఆక్రమించుకుంటున్నారు. ఇట్టి విషయం పత్రికలలో వచ్చినప్పటికీ కూడా ఇంతవరకు అధికార యంత్రాంగం సంబంధిత కబ్జాకోరులపై ఎటువంటి శాఖ పరమైన చర్యలు తీసుకోకపోవడం దుర్మార్గమన్నారు. ఇప్పటికైనా వెంటనే గ్రామ శివారులో గల సర్వేనెంబర్ 670 ,664, 666 ల లోఉన్న మొత్తం 11 ఎకరాల 24 గుంటల భూమిని సంబంధిత సర్వే ద్వారా సర్వే చేయించి హద్దులు కేటాయించి భూభకాసురుల కబ్జా నుండి చెరువును గుంటలను రక్షించాలని డిమాండ్ చేశారు ఉన్న సాగునీటి కుంటలను ఆక్రమించుకోవడం వలన రైతులకు సాగునీటి ఎద్దటి ఏర్పడుతుందని అన్నారు. వెంటనే స్థానిక తహసీల్దార్ గారు చిన్న నీటిపారుదల శాఖ డిఈ కబ్జా దారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనియెడల ప్రజలందరినీ ఐక్యం చేసి పెద్ద ఎత్తున సమరశీల పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి సిహెచ్ భద్రయ్య నాయకులు నాగయ్య తదితరులు పాల్గొన్నారు...

## నల్ల బ్యాడ్జీలతో విద్యుత్ ఉద్యోగుల నిరసన



**జనసైన్యం సిటి**
విద్యుత్ సంస్థల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాటాన్ని ఉధృతం చేయాలని తెలంగాణ విద్యుత్ ఉద్యోగుల జేఏసీ పిలుపునిచ్చింది. యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ ఉద్యోగులు చేపట్టిన న్యాయమైన ఆందోళనకు మద్దతుగా శనివారం ఉద్యోగులందరూ నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరుకానున్నారు. ఈ నిరసన కార్యక్రమంపై విద్యుత్ ఉద్యోగ జేఏసీ మెట్‌పల్లి కార్యవర్గం ప్రత్యేక ప్రకటన విడుదల చేసింది. ఇది మనందరి ఉద్యోగ భద్రతకు సంబంధించిన పోరాటమని, సంస్థను కాపాడుకునేందుకు ఒక్క ఉద్యోగి కూడా మినహాయింపు లేకుండా ప్రతి ఒక్కరూ నల్ల బ్యాడ్జీల నిరసనలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రైవేటీకరణ వద్దు, ప్రభుత్వ రంగాన్ని కాపాడుకుందాం, కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి, అనే నినాదాలతో శాంతియుతంగా మన నిరసనను తెలియజేయాలని జగిత్యాల జిల్లా విద్యుత్ జేఏసీ చైర్మన్ ఎండి. అజిజ్, మెట్ పల్లి డివిజన్ జేఏసీ చైర్మన్ మునుగురి లక్ష్మణ్, కార్యదర్శి జరుపుల హరిప్రసాద్, జేఏసీ నాయకులు లక్కంపెల్లి సురేశ్, సామల్ల రవి, పిపోజి రవి, కొత్తూరి శంకర్, కరీం, రంజిత్, లక్ష్మి, రమేష్, అరవింద, జిందం ప్రసాద్, ముఖ్య జేఏసీ నేతలు స్పష్టం చేశారు. ఈకార్యక్రమంలో ఉద్యోగులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఏఐ ఆధారిత డేటా సెంటర్లతో లాభ-నష్టాలు



డాక్టర్.కోలాహలం రామ్ కిశోర్

కృత్రిమ మేధ (ఏఐ) విప్లవంతో ప్రపంచవ్యాప్తంగా డేటా సెంటర్ల ప్రాముఖ్యత వేగంగా పెరుగుతోంది. క్లౌడ్ సేవలు, బ్యాంకింగ్, ఈ-కామర్స్, ప్రభుత్వ డిజిటల్ సేవలు, పరిశోధనలు ఇవన్నీ భారీ డేటా సెంటర్లపై ఆధారపడి ఉన్నాయి. అయితే అమెరికా, ఐర్లాండ్, నెదర్లాండ్స్, సింగపూర్ వంటి దేశాలు డేటా సెంటర్ల విస్తరణపై పరిమితులు విధిస్తున్నాయి. కారణం వాటి వల్ల పెరుగుతున్న విద్యుత్ వినియోగం, నీటి వినియోగం, కార్బన్ ఉద్గారాలు, పర్యావరణంపై పడుతున్న భారం. కానీ భారత్‌లో మాత్రం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భారీ రాయితీలు, భూములు, పన్ను మినహాయింపులతో డేటా సెంటర్లను పోటీపడి ఆహ్వానిస్తున్నాయి. నీరు, విద్యుత్తు కొరతతో పాటు పర్యావరణ ఒత్తిళ్లు అధికంగా ఉన్న దేశంలో ఈ విధానం ఎంతవరకు సమంజసం అనే ప్రశ్నకు శాస్త్రీయంగా సమాధానం వెతకాల్సిన అవసరం ఉంది.

ప్రస్తుతం ప్రపంచంలో సుమారు పదకొండు వేలకుపైగా డేటా సెంటర్లు ఉన్నాయి. అమెరికాలోనే ఐదు వేలకుపైగా ఉండగా, జర్మనీ, యునైటెడ్ కింగ్‌డమ్, చైనా, ఫ్రాన్స్, కెనడా, జపాన్, ఆస్ట్రేలియా వంటి దేశాల్లో వందల సంఖ్యలో ఉన్నాయి. భారత్‌లో ప్రస్తుతం రెండు వందల యాభై నుంచి మూడు వందల మధ్య పెద్ద డేటా సెంటర్లు పనిచేస్తున్నాయి. వీటి కోసం ముంబై, చెన్నై, హైదరాబాద్, నోయిడా, బెంగళూరు ప్రధాన కేంద్రాలుగా పోటీపడుతున్నాయి. రాబోయే రోజుల్లో ఈ రంగంలో పెట్టుబడులు మరింత పెరిగే అవకాశం ఉందని పరిశ్రమ అంచనా వేస్తోంది.

డేటా సెంటర్లలో అత్యంత కీలక సమస్య విద్యుత్ వినియోగం. ఏఐ ఆధారిత డేటా సెంటర్లు వందల మెగావాట్ల విద్యుత్తును నిరంతరం వినియోగిస్తాయి. అంతర్జాతీయ శాస్త్రవేత్తల అంచనాల ప్రకారం ఈ విద్యుత్ వినియోగం రాబోయే సంవత్సరాల్లో భారీగా పెరగనుంది. ఇప్పటికే భారత్‌లో వేసవికాలంలో విద్యుత్ డిమాండ్ రికార్డు స్థాయికి చేరుతోంది. అలాంటి పరిస్థితిలో పెద్ద ఎత్తున డేటా సెంటర్లకు చౌక విద్యుత్తు అందించడం మిగిలిన రంగాలపై ఒత్తిడిని పెంచే అవకాశం ఉంది.

రెండో ప్రధాన సమస్య నీటి వినియోగం. డేటా సెంటర్లలోని సర్వర్లను చల్లబరచడానికి భారీ మొత్తంలో నీరు అవసరమవుతుంది. పెద్ద డేటా సెంటర్లు రోజుకు లక్షల లీటర్ల నీటిని వినియోగించే అవకాశం ఉంది. ఇప్పటికే భారతదేశంలోని అనేక నగరాలు తాగునీటి కొరతను ఎదుర్కొంటున్నాయి. తలసరి నీటి లభ్యత కూడా గత కొన్ని దశాబ్దాలుగా తగ్గుతోంది. ఇలాంటి సమయంలో పరిశ్రమల కోసం విలువైన నీటి వనరులను



మళ్లించడం భవిష్యత్తులో సామాజిక, పర్యావరణ సమస్యలను మరింత తీవ్రమయ్యే ప్రమాదం ఉంది.

ఉద్యోగాల విషయంలో కూడా వాస్తవ పరిస్థితిని అర్థం చేసుకోవాలి. డేటా సెంటర్ల నిర్మాణ దశలో తాత్కాలికంగా వేలాది ఉద్యోగాలు లభించినా, నిర్మాణం పూర్తయిన తర్వాత నిర్వహణకు సాధారణంగా కొన్ని వందల మంది నిపుణులు మాత్రమే అవసరమవుతారు. వాటిలో అధిక భాగం అధిక నైపుణ్యం కలిగిన ఇంజినీర్లు, నెట్‌వర్క్ నిపుణులు, విద్యుత్ మరియు శీతలీకరణ సాంకేతిక నిపుణులకే పరిమితం అవుతాయి. అందువల్ల లక్షలాది మంది యువతకు ప్రత్యక్ష ఉపాధి లభిస్తుందనే ప్రచారం నిజం కాదు.

అయితే డేటా సెంటర్ల వల్ల ప్రయోజనాలు లేవా అంటే ఖచ్చితంగా కొన్ని ఉన్నాయి. దేశీయంగా డేటా నిల్వ చేయడం వల్ల డేటా భద్రత, డిజిటల్ సార్వభౌమత్వం బలోపేతమవుతాయి. క్లౌడ్ సేవలు, ఫిన్‌టెక్, ఈ-కామర్స్, ఆరోగ్యం, విద్య, కృత్రిమ మేధ పరిశోధనలకు అవసరమైన మౌలిక సదుపాయాలు అభివృద్ధి చెందుతాయి. విదేశీ పెట్టుబడులు కూడా పెరిగే అవకాశం ఉంటుంది. అయితే ఈ ప్రయోజనాలను ఖర్చులతో పోల్చి చూడడం అవసరం.

ఈ రంగంలో అత్యధిక లాభం పొందేది ప్రధానంగా ప్రపంచ క్లౌడ్ కంపెనీలు, పెద్ద సాంకేతిక సంస్థలు, పెట్టుబడిదారులు, డేటా సెంటర్ నిర్వహణ సంస్థలే. ప్రభుత్వాలు వారికి భూములు, పన్ను రాయితీలు, చౌక విద్యుత్తు వంటి ప్రోత్సాహకాలు అందిస్తున్నాయి. మరోవైపు నీటి కొరత, విద్యుత్ ఒత్తిడి, పర్యావరణ నష్టం, ప్రభుత్వ రాయితీల ఆర్థిక భారం వంటి ప్రభావాలను సమాజమే భరించాల్సి వస్తుంది. అంటే లాభాలు కొద్దిమందికి కేంద్రీకృతమయ్యే అవకాశం ఉండగా, ఖర్చు మాత్రం సమాజమంతా పంచుకోవాల్సి వస్తుంది.

ఇదే కారణంగా అనేక దేశాలు నియంత్రణ విధానాలను అనుసరిస్తున్నాయి. ఐర్లాండ్‌లో విద్యుత్ వ్యవస్థపై ఒత్తిడి కారణంగా కొత్త డేటా సెంటర్ల అనుమతులపై కఠిన నిబంధనలు అమలులోకి వచ్చాయి. సింగపూర్ కొంతకాలం కొత్త అనుమతులను నిలిపివేసి, తర్వాత అధిక శక్తి సామర్థ్య ప్రమాణాలతోనే అనుమతులు ఇచ్చింది. నెదర్లాండ్స్ కూడా కొన్ని ప్రాంతాల్లో పరిమితులు విధించింది. అభివృద్ధిని వ్యతిరేకించడం కాకుండా, పర్యావరణ సామర్థ్యానికి అనుగుణంగా నియంత్రించడం వారి విధానం.

భారత్‌లో కూడా ప్రతి ప్రాజెక్టుకు నీటి లభ్యత, విద్యుత్ సామర్థ్యం, పునరుత్పాదక ఇంధన వినియోగం, మురుగునీటి పునర్వినియోగం, కార్బన్ ఉద్గారాల నియంత్రణ, స్థానిక యువతకు ఉపాధి కల్పన వంటి ప్రమాణాలను తప్పనిసరి చేయాలి. ముఖ్యంగా తాగునీటి కొరత ఉన్న ప్రాంతాల్లో డేటా సెంటర్ల అనుమతుల విషయంలో అత్యంత జాగ్రత్త అవసరం.

డిజిటల్ ఆర్థిక వ్యవస్థకు డేటా సెంటర్లు అవసరమే. కానీ అభివృద్ధి పేరిట నీరు, విద్యుత్, భూమి వంటి పరిమిత వనరులను విచక్షణారహితంగా వినియోగించడం మన దేశ ప్రయోజనాలకు అనుకూలం కాదు.

పర్యావరణ పరిరక్షణ, ప్రజా వనరుల సమర్థ వినియోగం, ఉపాధి ప్రయోజనాలు, ఆర్థిక అభివృద్ధి... ఈ నాలుగు అంశాల మధ్య సమతుల్యత సాధించినప్పుడే డేటా సెంటర్లు నిజమైన జాతీయ ఆస్తిగా మారతాయి. లేకపోతే కొద్దిమంది పెట్టుబడిదారులకోసం మన దేశ వనరులను త్యాగం చేయటం సముచితం కాదు.

# భ్రూణ హత్యలు వద్దు ఆడపిల్లల ఆదరణే ముద్దు



నేదునూరి కనకయ్య

భారతీయ కుటుంభాల్లో బాలికల కంటె బాలురకు ప్రాధాన్యత ఇచ్చే సంస్కృతి రాజ్యమేలుతుంది. కుటుంభంలోనే బాలుర బాలికల మధ్య వివక్ష చోటుచేసుకుంది. బాలుర బాలికల మధ్య సామాజిక ఆర్థిక అసమానతలు ఉన్నాయి. కుటుంభ సామాజిక' ఆర్థిక స్థతిగతులు కుమారుణ్ణి ఆస్తిగా కుమార్తెను బాధ్యతగా భావించే సాంప్రదాయం కొనసాగుతుంది. కుమార్తెను ఆర్థిక భారంగా బావించే సామాజిక పరిస్థితి బాలికల పాలిట శాపంగా మారిందని అనేక అధ్యయనాలు వెల్లడించాయి. పుట్టబోయే బిడ్డ "ఆడశిశువు" అని తెలియగానే గుట్టు చప్పుడు కాకుండా గర్భస్రావానికి పాల్పడుతున్నారు.

**చట్టము ఉన్న ఫలితం సున్న**

1870 లో బ్రిటిష్ ప్రభుత్వం " ఆడశిశువు హత్యా నిరోధక చట్టం" తెచ్చినప్పటికి అమలుకు నోచుకోలేదు. 2020 లో ఐ'రా'స జనాభా నిధి సంస్థ విడుదల చేసిన రిపోర్ట్ ప్రకారం తల్లి కడుపులో పెరిగేది ఆడపిల్ల అని తెలిసిన మరు క్షణమే 4.58 కోట్ల మంది బాలికలు హత్యకు గురైనారని తెలిసింది.వాషింగ్టన్ కేంద్రంగా పని చేస్తున్న" ప్యూ రీసెర్చ్ సెంటర్" అధ్యయనం ప్రకారం 2009-2019 ఒక దశాబ్ద కాలంలో 90 లక్షల మంది పిల్లలుమరణించారని తెలిపింది. ఆడపిల్ల అంటే ఆడపిల్లనే అనే సంస్కృతి సమాజంలో నెలకొనడం బాలికల పాలిట శాపం గా పరిణమించింది. తల్లి గర్భంలో పెరుగుతున్నది ఆడ శిశువు అని తెలియగానే "భ్రూణ హత్యలకు" పాల్పడటం సర్వసాధారణమైంది.

**ఆడపిల్లలు నిర్లక్ష్యం**

కుటుంబం నుండే ఆడపిల్ల పెంపకంలో నిర్లక్ష్యానికి వివక్షతకు గురికావడం విచారకరం. కుటుంభం నుండి మొదలైన వివక్షత నిర్లక్ష్యం చిన్న చూపు బాలికల అభివృద్ధికి వారి సాంస్కృతిక 'సాంఘీక ' ఆర్థిక' సామాజిక వికాసానికి గొడ్డలిపెట్టుగా పరిణమించింది . సమస్యల విషవలయంలో చిక్కుకు పోయిన ఆడపిల్లలఅభివృద్ధి 'సంక్షేమంఆశించినమేరకుజరుగలేదు. ఆడపిల్లలను కించపరచడం సామాజిక రుగ్మతైంది. పేదరికం' నిరుద్యోగం 'నిరక్షరాస్యత ఆడబిడ్డను పోషించే స్థోమత లేక బడుగు బలహీన వర్గాలు గిరిజన 'కొండజాతి ప్రజలు అడ శిశువులను విక్రయిస్తున్నారు. కష్టపడి పెంచి చదువులు చదివించి నప్పటికి పెళ్ళి టైంలో వరుడికి కట్నం కానుకలు ఇవ్వాల్సి వస్తుంది.వరకట్న దురాచార రద్దు కోసం చేసిన చట్టాలు అమలు కావడం లేదు. పుట్ట పోయే బిడ్డ ఆడబిడ్డ అని తెలిస్తే గర్భ స్రావం చేసే వైద్య వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా వర్ధిల్లుతుంది. పెళ్ళి టైంలో బారీ కట్నం కానుకలుఇవ్వలేమని .భార్యా భర్తల మధ్య గొడువలు అల్ప ఆదాయాలు ఆడ పిల్లను కనటానికి కుటుంబ సభ్యుల సపోర్ట్ లేకపోవడం. ప్రభుత్వం నుండి తగిన ప్రోత్సాహం లభించక పోవడం మొన్నగు కారణాలు ఆడ శిశువుల హత్యలను ఆపలేక పోతున్నాయి.

బాలికలపై మహిళల పై పాఠశాలల్లో పనిచేసే ప్రదేశాల్లో లైంగిక వేదింపులు అత్యాచార ఘటనలు జరుగుతున్నాయి. మహిళల అక్రమ రవాణా మహిళపై దాడులుపెరుగుతున్నాయి. బాలికలకు భద్రత లేదు. ఇలాంటి స్థితి గమనించిన తల్లితండ్రులు ఆడపిల్లలను గర్భంలోనే తొలగించు కోవడానికిమొగ్గు చూపుతున్నారు.

మొబైల్ స్కానింగ్ సెంటర్స్ ద్వారా లింగ నిర్ధారణ పరీక్షలు చేసి ఆడశిశువు అని తేలగానే భారీ సంఖ్యలో అబార్షన్లు చేయించు కుంటున్నారు. కొడుకు కావాలని కోరుకునే తల్లి తండ్రులను లక్ష్యంగా చేసుకొని స్కానింగ్ సెంటర్స్ నిర్వాహకులు భారీగా డబ్బులుగుంజుతున్నారు. 2011 జనాభా లెక్కల ప్రకారం మన దేశములో ప్రతి 110 మంది బాలురకు కేవలం 100 మంది బాలికలే ఉన్నారని సర్వేల్లో తేలింది. చట్టాలు విఫలం బాలికలకు విద్య వైద్యం ఆహారం చట్టబద్ధమైన హక్కు ఆరోగ్య సంరక్షణ,' సామాజిక 'భద్రత బాల్యవివాహాలు నుండి బాలికలకు విముక్తి కల్పించాలని ప్రవేశపెట్టిన అనేక చట్టాలు' పథకాలు ఆశించిన ఫలితాలు సాధించలేదు . సమస్యలే ఆడపిల్లల ఆస్తులుగా అవమానాలు నిర్లక్ష్యం అనారోగ్యం వేతన వివక్ష వారికి ఆభరణాలుగా పరిణమించాయి.

**రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం**

కేంద్ర ప్రభుత్వం 2015లో చేపట్టిన " "భేటీ బచావో బేటి పడావో' అనే పథకం ఆడపిల్లల అభివృద్ధికి వారి సాంఘిక ఆర్థిక వికాసం కోసం ప్రవేశ పెట్టిన పథకం రాష్ట్ర ప్రభుత్వాల అమలులో నిర్లక్ష్యం వల్ల ఆశించిన ఫలితాలు రావడం లేదు. కేంద్ర మహిళా 'శిశు సంక్షేమ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో 2015 ఏప్రిల్ నుండి జాతీయ బాలికా దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించడానికి నేషనల్ గర్ల్స్ డెవలప్ మెంట్ మిషన్ కార్యక్రమ రూపకల్పన జరిగింది.బాలికల సంరక్షణ కొరకు ఆడపిల్లలకు షరతులతో కూడిన ధనలక్ష్మి పథకం' కిశోరి శక్తి యోజన సుకన్య 'స్వమృద్ధి యోజన పొస్టి ఆహార పథకం మొదలగు పలు పథకాలను ప్రభుత్వం అమలు చేస్తుంది 1989వ సంవత్సరంలో ఐక్యరాజ్యసమితి బాలల హక్కుల అంతర్జాతీయ ఒడంబడికను రూపొందించి సభ్య దేశాలలో ఆడపిల్లల సామాజిక ఆర్థిక సాంఘిక సాంస్కృతిక హక్కుల పరిరక్షణకు పూనుకున్నది.

**స్త్రీల నిరక్షరాస్యత**

జనాభాలో నేటికీ 20 కోట్ల మంది మహిళలు నిరక్షరాస్యులుగా ఉన్నారు. వీరిని అక్షరాస్యులను చేసినప్పుడు మాత్రమే మహిళా సాధికారత సాధ్యమవుతుంది.



తగ్గుతున్న స్త్రీ పురుష నిష్పత్తి రోజురోజుకీ ఆడపిల్లల సంఖ్య తగ్గిపోతుంది. ఇలాగే కొనసాగితే చాలా సమస్యలు ఎదుర్కోవలసి వస్తుంది 2011లో స్త్రీ పురుష నిష్పత్తి ప్రతి 1000 మంది పురుషులకు 940 మంది స్త్రీలు ఉన్నారు. ఇందులో ఆరు సంవత్సరాల లోపు వయసు కలిగిన బాలికలు ప్రతి వెయ్యి మంది బాలురకు 914 మంది మాత్రమే ఉన్నారు. బాల్యవివాహాలు దేశంలో 26.5శాతం బలవంతపు బాల్య వివాహాలు జరుగు తున్నాయి.ప్రపంచంలో జరుగుతున్న 40 శాతం బాల్యవివాహాలు మన దేశంలో జరుగుతున్నాయని "యూనిసెఫ్ "వెల్లడించింది . మన దేశంలో 40 శాతం బలవంతపు బాల్య వివాహాలు పశ్చిమబెంగాల్లోోటుచేసుకోవడం గమనార్హం

**భ్రూణహత్యాలు**

ఆడపిల్లను మైనస్ గా భావించి మగ శిశువును ప్లస్ గా పరిగణించే మానసిక స్థితి సమాజంలో నెలకొనడం వల్ల పుట్టుకతోనే ఆడపిల్లల భ్రూణహత్యాలకు బలై వివక్షతకుగురౌతున్నారు . 1970 వ దశాబ్దంలో మగ పిల్లవాడు పుట్టే వరకు ఆడ పిల్లలను కనే వారు.జనాభా పెరుగుదల సమస్యగా మారడంతో గర్భస్రావం ఒక పరిష్కారంగా ముందుకు తీసుకు వచ్చింది.1990 దశాబ్దంలో ఆల్ట్రా సౌండ్ స్కానింగ్ విధానాలు అందుబాటులోకి రావడం వల్ల భ్రూణ హత్యలు ఎక్కువైనాయి. కేంద్ర ప్రభుత్వం గర్భస్థ శిశు లింగ నిర్ధారణ ప్రక్రియ నిషేధ చట్టం- 1994 లో ప్రవేశ పెట్టింది.2004 లో సవరించారు.ఐనప్పటికి గర్భస్థ శిశు లింగ నిర్ధారణ పరీక్షలు కొనసాగుతూనే ఉన్నాయి. భ్రూణ హత్యలకు పాల్పడిన వారికి వారిని ప్రోత్సహించిన వారికి 50 వేల రూపాయల జరిమానా' జైలు శిక్ష విధించాలని నిబంధనలు పాటించకపోవడంశోచనీయం

**బాలికలు పేదరికం**

బాలికలకు ఉన్నత విద్య సమస్యగా మారింది. నేటికీ 40 శాతం పైగా బాలికలు పదవ తరగతి కంటే ముందే బడి మానేస్తున్నారు బడి మానుకొని గ్రామాలలో వ్యవసాయ రంగంలో అసంఘటిత 'ప్రైవేట్ రంగంలో బాలకార్మికులుగా పనిచేస్తున్నారు. శ్రమ దోపిడీకి 'లైంగిక వివక్షతకు భిక్షాటనకు గురవుతూ తమ అమూల్యమైన బాల్య దశను పేదరికం 'ఆకలిచావులు అల్ప పౌష్ఠికాహారం అనారోగ్యానికి గురౌతున్నారని అనేక అధ్యయనాలల్లోతేలింది. .

ప్రభుత్వం బాలికల సంరక్షణ చర్యలు బాలికల సమగ్ర వికాసానికి ' సంరక్షణకు అవసరమయ్యే విధానాలను అమలు చేయాలి.

బాలికల భద్రత '' లింగ నిష్పత్తి విద్య 'వైద్యం ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలి. బాలికలకు బాలురతో పాటు సమాన అవకాశాలు సమాన హక్కులు' స్వేచ్ఛ కల్పించాలి .

.బాలికల అభివృద్ధియే లక్ష్యంగా జాతీయ విద్యా విధానంలో పలు పథకాలు ప్రవేశపెట్టడం బాలికలకు నాణ్యమైన ఉన్నత విద్యను అందించడం సమాన విద్యావకాశాల సాధనకు" ప్రతేక నిధిని" కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేయడం అభినందనీయమైనచర్య. బాలికల హక్కుల రక్షణ భద్రత పౌరసమాజం సామాజిక బాధ్యతగా గుర్తించాలి. ఆడపిల్లలను మగపిల్లలతో పోటీ పడేట్లు ప్రోత్సహించాలి .అన్ని రంగాలలో సమాన అవకాశాలు కల్పించాలి . ఆడపిల్లల అభివృద్ధి దేశాభివృద్ధిగా భావించాలి. దేశ ప్రగతి పురోగతిలో ఆడపిల్లలు మానవ వనరులుగా ఎదగడానికి ప్రభుత్వం కృషి చేయాలి. బడుగు బలహీన వర్గాల్లో బాలికలకు ఉచిత విద్య వైద్యం అందించాలి. సమాజంలో మహిళాల పట్లౌరవం ఆర్థికస్థాయి. సామాజిక హోదా పెంచాలి.

,బాలికల సంరక్షణ ప్రభుత్వం బాల్య వివాహాలు బాలికల అక్రమ రవాణా' అత్యాచారాలు లైంగిక వివక్ష మొదలగు సమస్యల నుండి ఆడ పిల్లలను సంరక్షించే బాధ్యత ప్రభుత్వం తీసుకోవాలి .పౌరసమాజం యువజన సంస్థలు 'మహిళా సంఘాలు 'స్వచ్ఛంద సంస్థలు ఆడపిల్లల సంరక్షణ హక్కులరక్షణకుపాటుపడాలి బాలికలు డిజిటల్ విద్య ప్రభుత్వం బాలికలకు డిజిటల్ విద్య టెక్నాలజీ ఆధునాతన సాంకేతిక ఉన్నత విద్య 'ఉపాధి దోహక విద్యను ఉచితంగా అందుబాటులోకి తేవాలి . బాలికలకు వృత్తి నైపుణ్య విద్యను అందించాలి . బాలికల సామాజిక' ఆర్థిక స్థాయి పెంచే పథకాలను అమలు చేయాలి .

మహిళా రిజర్వేషన్స్ కేంద్ర రాష్ట్ర 'ప్రభుత్వ 'ప్రైవేట్ రంగ ఉద్యోగ నియామకాల్లో 50 శాతం మహిళలకు రిజర్వేషన్ సౌకర్యం కల్పించాలి. ప్రభుత్వం మహిళా బిల్లును ప్రవేశ పెట్టి రాజకీయాలలో స్త్రీల వాటా పెంచాలి.

**మహిళా సాధికారిత**

ప్రభుత్వం మహిళా సాధికారిత సాధనకు ఉద్యమించాలి. శాస్త్ర సాంకేతిక 'పారిశ్రామిక 'వ్యవసాయ వ్యాపార 'వాణిజ్య 'రాజకీయ రంగాలలో మహిళా వికాసానికి ప్రభుత్వం పెద్ద పీట వెయ్యాలి .బాలికల కొరకు ప్రత్యేక పాఠశాలలు కళాశాలలు ఏర్పాటు చేసి ఇంటర్మీడియేట్ వరకు ఉచిత వొకేషనల్ విద్య అందించాలి. భ్రూణ హత్యలను నిరోధించే చట్టాలు అందుకు దారి తీసే పరిస్థితులపై పోరాడే చట్టాలను పటిష్టంగా అమలు పరచాలి.వరకట్న నిషేధ చట్టం1961 లైంగిక నేరాల నుండి ఆడ పిల్లలకు రక్షణ కల్పించే.చట్టం2012 ను సమర్థవంతంగా అమలు చేయాలి. మగ పిల్లల కోసం ఎదురుచూస్తున్న దంపతులను ఆశా కార్యకర్తలు అంగన్ వాడి కార్యకర్తలు గుర్తించి గర్భ స్రావం వల్ల కలిగే అనారోగ్యం నష్టాల పట్ల "కౌన్సెలింగ్ "ఇవ్వాలి. ప్రతి గ్రామంలో "గ్రామ సభ" తల్లుల సంఘాలు ' మహిళా సంక్షేమ చట్టాలు 'భ్రూణ హత్యలకు పాల్పడితే వేసే జరిమానాలు శిక్షల పట్ల చర్చలుజరపాలి .అవగాహన చైతన్యం కలిగించాలి.

ఆడపిల్లలను పుట్టనిద్దాం బతుకనిద్దాం చదువనిద్దాం ఎధుగనిద్దాం అన్న నినాదం విధానమైనప్పుడే బాలికల సంక్షేమం అభివృధి భద్రత సమగ్ర అభివృధి జరుగుతుంది . అమ్మాయి లేనిదే అవని లేదు .స్త్రీ లేకపోతే సృష్టిలో జీవం లేదు. స్త్రీ లేకపోతే అసలు సృష్టి లేదు. అందువల్ల ఆడపిల్లలను రక్షించుదాం. అమ్మాయిలను ఆదరిద్దాం. బాలికల భవితకు బంగారు బాటలు వేద్దాం .

## ఘనంగా ప్రారంభమైన 'ఫోర్త్ ఆల్ ఇండియా ఓపెన్, జూనియర్స్ చెస్ ఛాంపియన్‌షిప్



**జనసైన్యం సిటి**

కరీంనగర్ పట్టణంలోని వి-కన్వెన్షన్‌లో 'జీనియస్ చెస్ అకాడమీ' ఆధ్వర్యంలో ఫోర్త్ ఆల్ ఇండియా ఓపెన్ & జూనియర్స్ చెస్ ఛాంపియన్‌షిప్ - 2026 క్రీడలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఈ ప్రతిష్టాత్మక టోర్నమెంట్‌కు ముఖ్యఅతిథులుగా నగర మేయర్ శ్రీ కొలగాని శ్రీనివాస్, బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి మరియు మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు హాజరై చదరంగ క్రీడలను లాంఛనంగా ప్రారంభించారు. చిన్నారుల్లో మేధాశక్తిని, ఏకాగ్రతను పెంపొందించడానికి చదరంగం ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. క్రీడాకారులు చెస్‌లో తమ అత్యుత్తమ నైపుణ్యాన్ని ప్రదర్శించి, భవిష్యత్తులో దేశానికి మరియు కరీంనగర్ నగరానికి మంచిపేరు తీసుకురావాలని పిలుపునిచ్చారు. టోర్నమెంట్ నిర్వాహకులు కంకటి అనూప్ మాట్లాడుతూ.. ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విజేతలను ప్రోత్సహించేందుకు వందకు పైగా బహుమతులతో పాటు, మొత్తం రూ. 1,25,000/- (లక్షా ఇరవై ఐదు వేల రూపాయల) నగదు బహుమతిని అందజేస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కె. ఏపీపీ చంద్ర, పలు క్రీడా సంఘాల అధ్యక్షులు జనార్దన్ రెడ్డి, శ్రీనివాస్, కనకయ్య, పండుగ నాగరాజు తదితరులతో పాటు పెద్ద సంఖ్యలో క్రీడాకారులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## కరీంనగర్ 10వ డివిజన్‌లో ఉచిత వైద్య శిబిరం ప్రారంభం



**జనసైన్యం సిటి**

స్థానిక కట్టంపూర్ 10వ డివిజన్ లో ప్రజాసేవా కార్యాలయంలో కార్పొరేటర్ కొమురయ్య సొగాని ఆధ్వర్యంలో అపోలో రిచ్ హాస్పిటల్ వారి సౌజన్యంతో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో డివిజన్ ప్రజలకు ఉచితంగా కార్డియాలజీ,న్యూరాలజీ యూరాలజీ,జనరల్ ఫిజీషియన్,డైటీషన్ డాక్టర్లచే అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా విచ్చేసి నగర మేయర్ కొలగాని శ్రీనివాస్,డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు పాల్గొని శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అను నిత్యం ప్రజా అవసరాలు గమనిస్తూ,సమస్యల పట్ల అహర్నిశలు కృషి చేస్తూ ముందుకు వెళుతున్న కార్పొరేటర్ సొగాని కొమురయ్య గారిని మరియు అపోలో రీచ్ యాజమాన్యం, సిబ్బందిని ఉచిత వైద్య సేవలు అందించినందుకు గాను నగర మేయర్, డిప్యూటీ మేయర్లు అభినందించారు.






## శ్రీ వేదం ఉన్నత పాఠశాలలో వన మహోత్సవం








**జనసైన్యం సిటి**
శ్రీ వేదం ఉన్నత పాఠశాలలో వన మహోత్సవం చాలా ఘనంగా నిర్వహించారు. స్థానిక లక్ష్మీపురం లోని శ్రీ వేదం ఉన్నత పాఠశాలలో ఈరోజు గో గ్రీన్ పేరుతో వనమాత్సవం చాలా ఘనంగా నిర్వహించారు. విద్యార్థిని విద్యార్థులు పాఠశాల ఆవరణని పచ్చదనంతో అలంకరించి ప్రతి విద్యార్థి ఆకుపచ్చ డ్రస్సులతో వచ్చి చెట్ల పెంపకం వాటి ఉపయోగాల పై చక్కగా నృత్య రూపంలో వివరించారు. పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ బొమ్మ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ చెట్ల పెంపకం యొక్క ఆవశ్యకతను వివరిస్తూ ప్రస్తుతం వాతావరణంలో జరుగుతున్న మార్పులు వాటి యొక్క నివారణ చర్యల గురించి విద్యార్థిని విద్యార్థులకు చక్కగా వివరించారు. ప్రతి విద్యార్థి తన పుట్టినరోజులకు కేకులు కట్ చేయకుండా మొక్కలు నాటాలని ప్రతి ఇల్లు పచ్చదనంతో ఉండేలా చూసుకోవాలని విద్యార్థులతో ప్రమాణాలు చేపించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొని ఘనవిజయం చేశారు.

## సర్ కార్యక్రమంలో పాల్గొన్న నగర మేయర్ కొలగాని శ్రీనివాస్



**జనసైన్యం సిటి**
ఎన్నికల సంఘం నిర్వహిస్తున్న ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (SIR) కార్యక్రమంలో భాగంగా కరీంనగర్ నగర మేయర్ శ్రీ కొలగాని శ్రీనివాస్ శనివారం తన క్యాంపు కార్యాలయంలో 67వ బూత్‌కు చెందిన బూత్ లెవల్ ఆఫీసర్ (BLO) సమక్షంలో SIR ఫారంలో తన వ్యక్తిగత వివరాలను నమోదు చేసుకున్నారు. అనంతరం నమోదైన వివరాలను డిజిటల్ విధానంలో ధ్రువీకరించి ఆన్‌లైన్‌లో నమోదు చేయించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, ఎన్నికల సంఘం చేపట్టిన SIR కార్యక్రమాన్ని ప్రతి అర్హత ఓటరు సద్వినియోగం చేసుకోవాలని, తమ వివరాలను సక్రమంగా నమోదు చేసుకొని ఓటరు జాబితాను తప్పులులేని విధంగా రూపొందించేందుకు సహకరించాలని కోరారు. ఓటరు జాబితాలో ప్రతి అర్హుడి పేరు సక్రమంగా ఉండేలా ప్రజలు తమ వివరాలను పరిశీలించి అవసరమైతే సవరణలు చేయించుకోవాలని సూచించారు. ప్రజాస్వామ్య పరిరక్షణలో ప్రతి ఓటు ఎంతో విలువైనదని, అందరూ ఎన్నికల సంఘానికి సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో 67వ బూత్ దీూాతో పాటు GPO పరశురాములు, సంబంధిత ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

## అచీవర్స్ పాఠశాలలో ఘనంగా మెహందీ మహోత్సవం








స్థానిక కోతిరాంపూర్ లోని అచీవర్స్ యాక్టివ్ పాఠశాలలో నేడు విద్యార్థిని విద్యార్థుల యొక్క మాతృమూర్తులకు మరియు విద్యార్థినిలకు మెహందీ పోటీలు నిర్వహించడం జరిగింది.
ఈ పోటీలలో విద్యార్థిని విద్యార్థుల యొక్క తల్లులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటి విభిన్నమైన డిజైన్లలో మెహందీ తీర్చిదిద్ది బహుమతులు గెలుచుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ సి. హెచ్. పల్లవి మాట్లాడుతూ గోరింటాకు ఆషాడ మాసంలో ఎందుకు పెట్టుకుంటామో, ఎందుకు అలంకరించుకుంటామో దాని వెనుక ఉన్న ఇతివృత్తాన్ని వివరించి గోరింటాకు పెట్టుకోవడం వలన కలిగే ఉపయోగాలను తెలియజేశారు. అనంతరం పాఠశాల డైరెక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గోరింటాకు యొక్క విశిష్టతను వివరించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో పోటీలలో గెలుపొందిన మాతృమూర్తులకు సర్టిఫికెట్స్ మరియు బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ సి. హెచ్. వెంకటేశ్వర్లు, ప్రిన్సిపాల్ సి. హెచ్ పల్లవి, విద్యార్థినిలు, తల్లిదండ్రులు మరియు పాఠశాల సిబ్బంది పాల్గొని విజయవంతం చేశారు.



## నీట్ 2026 ఫలితాలలో కరీంనగర్ 'ట్రినిటీ' విద్యార్థుల ఘన విజయం




**జనసైన్యం సిటి**

జాతీయ అర్హత మరియు ప్రవేశ పరీక్ష (NEET) 2026 ఫలితాలలో కరీంనగర్ ట్రినిటీ విద్యాసంస్థల విద్యార్థులు అద్భుతమైన ప్రతిభను కనబరిచి ఘన విజయం సాధించారు. ఎంతో ప్రతిష్టాత్మకమైన ఈ పరీక్షలో విద్యార్థులు సాధించిన మార్కులు వారి కఠోర శ్రమకు, క్రమశిక్షణకు నిదర్శనం. ఈ ఏడాది అత్యుత్తమ మార్కులతో ముందంజలో నిలిచిన టాప్ విద్యార్థుల వివరాలు క్రింది విధంగా ఉన్నాయి:

టాప్ స్కోరర్ల వివరాలు:

డి.అశ్విత-534మార్కులు,జె.శ్రీవైత్రి-512 మార్కులు, జె. అశ్విని'-491 మార్కులు. హనీఫా 486 మార్కులు, విష్ణువర్ధన్-480మార్కులు, ఎన్.కీర్తన-472మార్కులు, ఎమ్.అక్షయ-460మార్కులు, ఫరీహా తెహరీమ్ -460 మార్కులు, ఎ. కావ్య 456 మార్కులు, ఎమ్. అజయ్-453 మార్కులు, యు. శ్రీనిధి 445 మార్కులు, పి. కీర్తన 445 మార్కులు, షైనీ 443 మార్కులు, డి. జ్యోస్న 441 మార్కులు,వీరితో పాటు షిఫా మహవీన్ (439), ఎన్. సాత్విక (434), వి. హర్షిత (433), ఎస్. నివేదిత (432), కె. అంజలి (426), జె. సౌమ్య (424), జి. అనుశ్రీ (424), ఎస్. అలేఖ్య (422), కే. వెన్నెల -420 మార్కులు, ఇ. అక్షయ (413), ఎ. శ్రుతి (409), ఎన్. దేవిక కృష్ణ (407), జష్ట్ర.వంశీ (405), మరియు. ఆర్. సాయికిరణ్ (401) కూడా అత్యుత్తమ మార్కులతో ఈ పరీక్షలో విజయం సాధించారు.

యాజమాన్యం ప్రశంసలు మరియు అభినందనలు:

ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన అభినందన కార్యక్రమంలో కళాశాల ఫౌండర్ చైర్మన్ దాసరి మనోహర్ రెడ్డి గారు మాట్లాడుతూ: "నీట్ 2026 ఫలితాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన మా ప్రియమైన విద్యార్థులందరికీ నా హృదయపూర్వక అభినందనలు. 534 మార్కులతో అగ్రస్థానంలో నిలిచిన డి. అశ్వితతో పాటు, 400 కంటే ఎక్కువ మార్కులు సాధించి సంస్థ కీర్తిని దశదిశలా చాటిన విద్యార్థులందరినీ చూస్తుంటే నాకు ఎంతో గర్వంగా ఉంది. మీ కఠోర శ్రమ, క్రమశిక్షణే మిమ్మల్ని ఈ స్థాయికి చేర్చాయి. భవిష్యత్తులో మీరు ల్యాప్రోస్కోపిక్ సర్జన్లుగా, పరిశోధకులుగా లేదా ఉత్తమ వైద్యులుగా సమాజానికి అమూల్యమైన సేవలు అందించాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నాను. మీ ఉజ్వల భవిష్యత్తుకు నా ఆశీస్సులు."అని తెలియజేశారు.కళాశాల చైర్మన్ దాసరి ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ: "నీట్ 2026 పరీక్షలో ఘన విజయం సాధించిన విద్యార్థులందరికీ, అలాగే వారికి అండగా నిలిచిన తల్లిదండ్రులకు నా అభినందనలు. పోటీ పరీక్షల్లో విజయం సాధించడం అనేది ఒక యజ్ఞం, అందులో మా విద్యార్థులు పూర్తి నిబద్ధతతో విజేతలుగా నిలిచారు. ప్రతి ఒక్క విద్యార్థి చూపిన ప్రతిభ అద్భుతం. అధునాతన విద్యా విధానాన్ని అందిస్తూ, మిమ్మల్ని విజయం వైపు నడిపించడంలో మా అధ్యాపక బృందం చేసిన కృషి ప్రశంసనీయం.ఈ విజయం మీ వైద్య విద్యా ప్రస్థానానికి ఒక బలమైన పునాది కావాలని కోరుకుంటున్నాను. ఆల్ ది బెస్ట్!" అని తెలియజేశారు.కళాశాల డైరెక్టర్ శ్రీమతి దాసరి మమతా రెడ్డి మాట్లాడుతూ: "ఈ రోజు మా విద్యాసంస్థకు ఎంతో సంతోషకరమైన రోజు. నీట్ 2026 ఫలితాల్లో మా విద్యార్థులు సాధించిన ర్యాంకులు వారి పట్టుదలకు నిదర్శనం. ముఖ్యంగా ఈ జాబితాలో విద్యార్థినులు (డి. అశ్విత, జె. అశ్విని, హనీఫా, ఎన్. కీర్తన, ఎమ్. అక్షయ, ఎ. కావ్య మరియు ఇతరులు) అద్భుతమైన మార్కులతో టాప్ స్థానాల్లో నిలవడం మరింత ఆనందాన్ని కలిగిస్తోంది. ప్రతికూల పరిస్థితులను అధిగమించి, లక్ష్యం వైపు అడుగులు వేసిన మీ అందరిలో ఒక గొప్ప వైద్యుడిని నేను చూస్తున్నాను. మీ కలలు నిజం కావాలని, మీరు ఎంచుకున్న వైద్య రంగంలో అత్యున్నత శిఖరాలను అధిరోహించాలని కోరుకుంటూ అభినందనలు." అని తెలియజేశారు., విద్యార్థులను అభినందించడానికి ఈ కార్యక్రమంలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు అన్ని క్యాంపస్‌ల ప్రిన్సిపాల్‌లు మరియు అధ్యాపక బృందం హాజరయ్యారు. ఈ సందర్భంగా, భవిష్యత్తులో ట్రినిటీ సంస్థల నుండి మరింత మెరుగైన మరియు అత్యుత్తమ ఫలితాల కోసం నిరంతరం కృషి చేస్తామని కళాశాల బృందం తమ నిబద్ధతను పునరుద్ఘాటించింది.

## కవితక్కను కృతజ్ఞతలు తెలిపిన మానకొండూరు నియోజకవర్గ ఇన్‌చార్జి చెన్నమల్ల చైతన్య



**జనసైన్యం సిటి**

హైదరాబాద్‌లోని టీఆర్ఎస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో పార్టీ అధినేత్రి శ్రీమతి కల్వకుంట్ల కవితక్క గారిని మానకొండూరు నియోజకవర్గ ఇన్‌చార్జి చెన్నమల్ల చైతన్య మర్యాదపూర్వకంగా కలిసి, తనపై విశ్వాసం ఉంచి మానకొండూరు నియోజకవర్గ ఇన్‌చార్జిగా నియమించినందుకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా కవితక్క మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమంలో శాతవాహన యూనివర్సిటీ జేఏసీ చైర్మన్‌గా కీలక పాత్ర పోషించి, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఏడు రోజుల ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి, అనేక కేసులను ఎదుర్కొని, జైలు జీవితం అనుభవించినప్పటికీ ఉద్యమ స్ఫూర్తితో చివరి వరకు పోరాడిన విద్యార్థి నాయకుడిగా చెన్నమల్ల చైతన్యను గుర్తించి మానకొండూరు నియోజకవర్గ బాధ్యతలను అప్పగించామని తెలిపారు.మానకొండూరు నియోజకవర్గంలో పార్టీని బూత్ స్థాయి నుంచి బలోపేతం చేయాలని, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ ప్రజల పక్షాన నిలవాలని, పార్టీ సిద్ధాంతాలను ప్రతి ఇంటికీ తీసుకెళ్లేలా కృషి చేయాలని ఆమె సూచించారు. యువ నాయకత్వం సమిష్టిగా పనిచేసి పార్టీని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.అనంతరం జిల్లా నాయకులతో సమావేశమైన కవితక్క, పార్టీ అభివృద్ధి కోసం అందరూ ఐక్యంగా పనిచేయాలని, ప్రజా సమస్యలపై నిరంతరం ఉద్యమాలు నిర్వహిస్తూ ప్రజల విశ్వాసాన్ని మరింత పెంపొందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గుంజపడుగు హరిప్రసాద్, రాష్ట్ర నాయకులు లింగంపల్లి నాగరాజు, రంగన్నవేణి లక్ష్మణ్, మహిళా జిల్లా అధ్యక్షురాలు అంకం శివరాణి, కుతాడి శ్రీనివాస్, బాసవేణి రాజేందర్, మ్యాక్ వినోద్, జైపాల్ రెడ్డి, అతహర్, సల్మా, అపర్ణ, లింగంపల్లి శ్రీనివాస్, ఎండి రజి, పూసాల పవన్, నాగరాజు, రాకేష్, సాయి చరణ్, మధు తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గురుకుల విద్యార్థులే తెలంగాణకు భవిష్యత్ బ్రాండ్ అంబాసిడర్లు



జనసైన్యం సిటి



పేదరికం ప్రతిభకు ఎప్పుడూ అడ్డంకి కాదని, సరైన అవకాశం, నాణ్యమైన విద్య, ప్రభుత్వ అండ ఉంటే గురుకుల విద్యార్థులు ప్రపంచ స్థాయిలోనూ సత్తా చాటగలరని సంక్షేమ శాఖ మంత్రి శ్రీ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు.

శనివారం హైదరాబాద్‌లోని ఎంసీహెచ్ఆర్డీలో జరిగిన కార్యక్రమంలో తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాసంస్థల (TGSWREIS)లో చదివి నీట్‌లో అత్యుత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులతో పాటు, చైనాలోని ఓర్డోస్‌లో నిర్వహించిన తొలి ఆసియా అండర్-23 అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్-2026లో మహిళల 4x400 మీటర్ల రిలే పోటీలో భారత జట్టు స్వర్ణ పతకాన్ని కైవసం సాధించిన సాయి ప్రవల్లికతో కలిసి గౌరవ ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారిని సంక్షేమ శాఖ మంత్రి శ్రీ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. "గురుకులాల్లో చదువుతున్న ప్రతి విద్యార్థి విజయం వెనుక ప్రభుత్వం తీసుకున్న సంస్కరణలు, ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి దూరదృష్టి, ఉపాధ్యాయుల అంకితభావం, తల్లిదండ్రుల విశ్వాసం కలిసి ఉన్నాయి. ఈ విజయాలు ఒక్క విద్యార్థుల కుటుంబాలకు మాత్రమే కాదు... తెలంగాణ సమాజానికే గర్వకారణం" అని అన్నారు.గురుకుల విద్యాసంస్థల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు పౌష్టికాహారం, అత్యాధునిక వసతి, డిజిటల్ విద్య, ఉచిత నీట్, జేఈఈ, సివిల్స్ వంటి పోటీ పరీక్షలకు ప్రత్యేక శిక్షణ, అనుభవజ్ఞులైన అధ్యాపకులు, సబ్జెక్టు నిపుణుల పర్యవేక్షణను ప్రభుత్వం అందిస్తోందని మంత్రి వివరించారు."సామాజిక న్యాయం అంటే కేవలం సంక్షేమ పథకాలు మాత్రమే కాదు... పేద పిల్లలను దేశ అత్యున్నత విద్యాసంస్థల్లో చదివించి నాయకత్వ స్థానాలకు తీసుకెళ్లడం కూడా సామాజిక న్యాయమే. అదే దిశగా మా ప్రభుత్వం పనిచేస్తోంది" అని మంత్రి పేర్కొన్నారు. ఆసియా స్థాయిలో స్వర్ణ పతకం సాధించిన సాయి ప్రవల్లికను ప్రత్యేకంగా అభినందించిన మంత్రి, "విద్యతో పాటు క్రీడల్లోనూ గురుకుల విద్యార్థులు ప్రపంచ స్థాయిలో రాణించడం తెలంగాణ గురుకుల విద్యా వ్యవస్థ సామర్థ్యానికి నిదర్శనం. భవిష్యత్తులో మరింత మంది ఒలింపియన్లు, వైద్యులు, ఇంజినీర్లు, శాస్త్రవేత్తలు, సివిల్ సర్వెంట్లు ఈ గురుకులాల నుంచే రావాలి" అని ఆకాంక్షించారు.

"మీరు సాధించిన ర్యాంకు మీ జీవితాన్ని మాత్రమే కాదు... మీ తర్వాత వచ్చే వేలాది మంది పేద విద్యార్థులకు స్ఫూర్తిని ఇస్తుంది. కష్టపడి చదివితే ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాల నుంచే దేశ అత్యున్నత స్థానాలకు చేరుకోవచ్చని మీరు నిరూపించారు. మీ విజయ ప్రస్థానంలో ప్రభుత్వం ఎల్లప్పుడూ మీకు అండగా ఉంటుంది" అని ప్రోత్సహించారు.

"తెలంగాణ ప్రభుత్వం గురుకుల విద్యా వ్యవస్థను దేశంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దుతోంది. పేద విద్యార్థి కల ప్రభుత్వ బాధ్యతగా భావిస్తున్నాం. ప్రతి గురుకుల విద్యార్థి విజయం మా ప్రభుత్వ విజయంగా భావించి, వారికి అవసరమైన ప్రతి అవకాశాన్ని కల్పిస్తాం" అని మంత్రి అడ్లూరి స్పష్టం చేశారు.

ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ...తమ పిల్లలకు కార్పొరేట్ విద్యాసంస్థలకు ధీటుగా నాణ్యమైన విద్య, పౌష్టికాహారం, ఉచిత ప్రత్యేక కోచింగ్, అన్ని సౌకర్యాలు కల్పించి వారి కలలను సాకారం చేస్తున్న ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారికి, సంక్షేమ శాఖ మంత్రి శ్రీ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో SCDD ముఖ్య కార్యదర్శి శ్రీమతి విజయేంద్ర బోయి IAS, TGSWREIS కార్యదర్శి (FAC) కంభంపాటి శారద, జాయింట్ సెక్రెటరీ (అకాడమిక్) సక్రు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సమావేశాలను జయప్రదం చేయండి




జనసైన్యం సిటి

భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల జూలై 29, 30 తేదీల్లో కరీంనగర్‌లో నిర్వహించనున్న రాష్ట్ర కమిటీ సమావేశాలను విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ కరీంనగర్ జిల్లా కమిటీ పిలుపునిచ్చింది. ఈ సందర్భంగా జిల్లా కార్యాలయం (మంకమ్మతోట)లో రాష్ట్ర కమిటీ సమావేశాల పోస్టర్‌ను ఆవిష్కరించారు.ఈ సమావేశాలకు ఎస్ఎఫ్ఐ జాతీయ కార్యదర్శి శ్రీజన్ భట్టాచార్య, జాతీయ ఉపాధ్యక్షురాలు ఆయుష్ ఘోష్ హాజరవుతున్నారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గజ్జెల శ్రీకాంత్ మాట్లాడుతూ, రాష్ట్రంలో నెలకొన్న విద్యారంగ సమస్యల పరిష్కారానికి భవిష్యత్ కార్యాచరణను ఈ రాష్ట్ర కమిటీ సమావేశాల్లో రూపొందించనున్నట్లు తెలిపారు.

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యారంగం తీవ్ర నిర్లక్ష్యానికి గురైందన్నారు. విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు సకాలంలో అందక వేలాది మంది విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో మౌలిక వసతుల కొరత, ఖాళీగా ఉన్న ఉపాధ్యాయులు, ఎంఈఓ పోస్టులను భర్తీ చేయడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు.మధ్యాహ్న భోజన పథకంలో నాణ్యమైన, పౌష్టికాహారం అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలని, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలకు తగిన నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు అధిక ఫీజులతో విద్యార్థులు, తల్లిదండ్రులను దోచుకుంటున్నాయని, కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజులను నియంత్రించే చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని కోరారు. అలాగే పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో విద్యారంగానికి ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ రాష్ట్ర కమిటీ సమావేశాలను జయప్రదం చేయాల్సిందిగా విద్యార్థులను, మీరు ఆవులను మేధావులను కోరడం జరుగుతుంది.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కంపెల్లి అరవింద్, జిల్లా ఉపాధ్యక్షులు ఇసాక్, సహాయ కార్యదర్శులు బోగేష్, గట్టు ఆకాశ్, జిల్లా కమిటీ సభ్యులు రోహిత్, సందేశ్, రక్షక్, నరేష్, నాయకులు సాయి, చందు, వరుణ్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# భారతదేశ సాంకేతిక చరిత్రలో సరికొత్త అధ్యాయం




**జనసైన్యం సిటి**

సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందిన వలన దేశం అభివృద్ధి వైపు పయనిస్తుందని మరియు ప్రజలందరికీ కావలసినటువంటి వనరులు అందుబాటులో ఉంటాయని పాఠశాల నిర్వాహకులు మొదటి ప్రైవేట్ రాకెట్ లాంచ్ విజయవంతం కావడం వలన ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక విజయోత్సవ సమావేశానికి హాజరై వారు మాట్లాడారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హైదరాబాద్ కు చెందిన ప్రముఖ స్పేస్ స్టాప్ స్కై రూట్ ఏరోస్పేస్ పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో తయారుచేసిన దేశపు మొట్టమొదటి ప్రవేట్ ఆర్బిటాల్ క్లాస్ రాకెట్ శ్రీహరికోటలోని సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రం నుండి నింగిలోకి దూసుకెళ్లి చరిత్ర సృష్టించిందని వారు చెప్పారు. ఈ చారిత్రాత్మక ప్రయోగం విజయవంతమైనదని వారు హర్షం వ్యక్తం చేస్తూ అన్ని పంచుకున్నారు. దీని ద్వారా స్పేస్ కాస్మో సెర్ఫ్ తదితర సంస్థలకు చెందినటువంటి టెక్నాలజీ నిర్దేశిత కక్షలోకి ప్రవేశపెట్టడం జరిగిందని వారు చెప్పారు. ఈ ప్రయోగం విజయంతో కక్షలోకి పంపగల సత్తా ఉన్న ప్రపంచ దేశాల సరసన భారత్ చేరిందని హర్షం వ్యక్తం చేస్తారు. నైపుణ్యానికి నిదర్శనంగా నిలిచినదని వారు కొనియాడారు ఏడంతస్తుల ఎత్తుగా ఉన్న ఈ రాకెట్ను సరికొత్త 3ఎ ప్రింటింగ్ టెక్నాలజీలతో పూర్తి స్వదేశీ సాంకేతికతతో రూపొందించడం జరిగినది వారు తెలుపుతూ ప్రతి ఒక్కరూ సాంకేతికంగా పరిజ్ఞానం పట్ల పట్టు తెచ్చుకోవాలని మరియు నూతన ఆవిష్కరణలకు బీజం వేయాలని సూచించారు. విద్యార్థులు తప్పనిసరిగా వైజ్ఞానిక శాస్త్రంలోని విషయాలను ఎప్పటికప్పుడు సాధన చేస్తూ విశ్లేషిస్తూ పట్టు సాధించడమే కాకుండా అమలుపరచి పై చేయి సాధించాలని వారు చెప్పారు

నింగిలోకి రాకెట్ ప్రవేశ పెట్టడం విజయవంతం కావడం వలన విద్యార్థులందరూ జాతీయ జెండాలను రూపుతూ జయహో భారత్ అని నినాదాలు చేసి స్ఫూర్తి నింపారు

ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు

# సిద్ధార్థ విద్యాసంస్థల యందు స్కూల్ లీడర్స్ ప్రమాణ స్వీకార మహోత్సవం

**జనసైన్యం సిటి**

స్థానిక కరీంనగర్ సిద్ధార్థ విద్యాసంస్థల యందు స్కూల్ లీడర్స్ ప్రమాణ స్వీకార మహోత్సవ (Investiture Ceremony) వేడుకలు భగత్నగర్ పాఠశాలలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని పాఠశాల చైర్మన్ దాసరి శ్రీపాల్ రెడ్డి , డైరెక్టర్ శ్రీమతి స్వప్న రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ఆరంభించారు. ఈ కార్యక్రమంలో పాఠశాలలోని ధోని టీమ్, మెస్సీ టీమ్, ధ్యాన్ చంద్ టీమ్, విశ్వనాథన్ ఆనంద్ టీములకు చెందిన విద్యార్థులు కవాతు చేస్తూ అతిథులకు గౌరవ వందనం చేసారు. స్కూల్ లీడర్స్ గా ఎంపికైనటువంటి స్కూల్ క్యాప్టన్, స్పోర్ట్స్ క్యాప్టన్ టీమ్ క్యాప్టన్ విద్యార్థులు ప్రమాణ స్వీకారం చేసారు. అనంతరం సిద్ధార్థ పాఠశాల ఫౌండర్ శ్రీ దాసరి నర్సింహారెడ్డి గారి జ్ఞాపకార్థం డి.ఎన్.ఆర్. స్కాలర్షిప్ పేరుతో గత సంవత్సరం అకాడమిక్ లో అత్యున్నత ప్రతిభకనబరిచిన విద్యార్థులందరికీ రూ॥ 10,000 చొప్పున నగదు పారితోషికం మరియు, ఎక్స్టర్నల్ ఐ.ఐ.టి మెరిట్ స్కాలర్షిప్ మరియు సర్టిఫికెట్, జాతీయ, రాష్ట్ర స్థాయి క్రీడలలో గెలుపొందిన విద్యార్థులకు,100% అటెండెన్స్ కలిగిన విద్యార్థులకు అకాడమిక్ ఎక్సలెన్స్ జ్ఞాపికలను ప్రధానం చేసారు. విద్యార్థులందరినీ ఆయన అభినందిస్తూ నేటి సమాజంలో విద్యార్థులకు చదువుతోపాటు బాధ్యతల పట్ల కూడా అవగాహన కలిగి అన్నిరంగాలలో ముందుండాలని, పాఠశాల లీడర్స్ ప్రతీ విభాగంలో మిగతా విద్యార్థులందరికీ ఆదర్శంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ దాసరి శ్రీపాల్ రెడ్డి , డైరెక్టర్ శ్రీమతి స్వప్న రెడ్డి , ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.













## రన్నింగ్ కాలమ్

అంతరిక్ష యానంలో
ఇస్రో నేర్పిన ఓనమాలు
నేడు ఎదుర్కొంటోంది
వరుస రాజీనామాలు

ఆకర్షణీయ ప్యాకేజీలతో
ప్రైవేటోల్లు వేస్తారు ఎర
మొదట్లో బాగానే ఉన్నా
తరువాత బతుకు చెర



-పెనుగొండ బసవేశ్వర్..

# విద్యార్థి ఉద్యమకారుల ప్రతిపాదనలు ఆమోదించి అమలు చేయాలి




ఉస్మానియా యూనివర్సిటీలో జరిగిన తెలంగాణ విద్యార్థి ఉద్యమకారుల సమావేశం లో తెలంగాణలోని అన్ని యూనివర్సిటీల విద్యార్థి ఉద్యమకారులు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థి ఉద్యమ నేతలు మందాల భాస్కర్, ఎరవెల్లి జగన్ మాట్లాడుతూ కేకే కమిటీ ముందుగా విద్యార్థి ఉద్యమకారులతో సమావేశం నిర్వహించి అభిప్రాయాలు తీసుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. అలాగే తెలంగాణ ఉద్యమంలో సర్వస్వం కోల్పోయిన వారిగా విద్యార్థులు నిరుద్యోగులుగా మిగిలిపోయరని, నష్టపోయిన విద్యార్థి ఉద్యమకారులకు గుర్తింపు ప్రక్రియలో మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని కేకే కమిటీకి విజ్ఞప్తి చేయడంతో పాటు అన్ని యూనివర్సిటీల కోఆర్డినేషన్ కమిటీగా త్వరలోనే కేకే కమిటీతో పాటు మంత్రులను, సీఎం ను కూడా కలుస్తామని పేర్కొన్నారు.

1.అన్ని యూనివర్సిటీలలో ప్రెస్మీట్లో ,సదస్సులు నిర్వహిస్తాం.
2.సెప్టెంబర్ 17 న ఆర్ట్స్ కాలేజ్ వేదికగా బహిరంగ సభ
3.నవంబర్ 18 ఓయూ జేఏసీ ఆవిర్భావ వేడుకలు రాష్ట్రస్థాయి సదస్సు జరపాలని నిర్ణయించడం జరిగింది.
4.డిసెంబర్ 9 తెలంగాణ రాష్ట్ర ప్రకటన విద్యార్థి విజయ దివాస్ గా ప్రభుత్వం ప్రకటించాలని డిమాండ్ చేస్తున్నాం.

ప్రభుత్వం మూడు నెలల లోపట విద్యార్థి జేఏసీ ప్రతిపాదనలు ఆమోదించి, అమలు చేయాలని ఏకగ్రీవంగా తీర్మానించడం జరిగింది.

# ఇవ్వడం నేర్చుకో

ప్రతి మనిషి సమాజానికి
ఇవ్వడం నేర్చుకోవాలి
ప్రకృతిని స్ఫూర్తిగతీసుకో
సమాజోన్నతికి పాటుపడు
తీసుకోవడం కాదు
త్యాగాలు సేవా భావం
మనిషి జీవనశైలి కావాలి
ఇతరులను శాసించడం
కాదు సంతోషంగా
ఉంచడం నేర్చుకో
ఆశించడం కాదు
ఆనందంగా
ఉంచడం నేర్చుకో
చేసిన మేలు మరవడంకాదు
కృతజ్ఞతగా ఉండడం నేర్చుకో
ఆజ్ఞాపించడం కాదు
అవగాహన పెంచుకో
పెత్తనం కాదు ప్రేమ
ఆప్యాయత పంచుకో
మంచిని చెప్పడం కాదు
ఆచరించు ఆదర్శంగా నిలువు
మనసులో ప్రేమ ఉంటే
ఎంత పెద్ద తప్పులైనా
పొరపాట్లయినా
చిన్నవిగా కనిపిస్తాయి
బలహీనమైన బంధాలు
బలోపేతం అవుతాయి
ఆప్యాయత అనురాగాలు
సుస్థిరమవుతాయి
మనం చేసిన సేవ
చరిత్రలో శాశ్వతమై చిరస్మరణీయమై
స్ఫూర్తి శిఖరం కావాలి
మనసంతా ద్వేషం
వుంటే చిన్న తప్పే
పెద్దగా కనిపిస్తుంది.
బలమైన బంధాలు
దూరమవుతాయి
ఆనందం తృప్తి ఉంటే
సౌభాగ్యం సంపదలు
సమకూరుతాయి
బలహీనమైన మొక్క
బండరాయిని సైతం
చీల్చి పెద్ద వృక్షంగా మారుతుంది
అలాగే వ్యక్తి ఎదగాలి
గెలవాలి అనే లక్ష్యం
ఎంతటి కష్టాన్నైనా
సునాయసంగా విజయాన్ని చేకూరుస్తుంది
ధైర్యం ఉంటే
దరిద్రంలో కూడా
విరాజిల్లవచ్చు
సచ్ఛీలం ఉంటే రూపం
బాగలేకున్నశోభించవచ్చు
విజ్ఞాన వికాసంతో
గుర్తింపు పొందవచ్చు
రుచి లేని భోజనం
వేడిగా ఉండడంతో రాణిస్తుంది
చినిగిన బట్ట
పరిశుభ్రంగా వుంటే రాణిస్తుంది
మొక్కుబడితో చేసే పనులు
ప్రయోజనం ఇవ్వవు
మనసుపెట్టి చేసే పనులు
ఫలితం తప్పక ఇస్తాయి
పనియే దైవం ప్రగతియే లక్ష్యం
నిన్ను నీవు నమ్ముకో
నీ నమ్మకమే నీ జయం
ఆకలితో ఉన్న కడుపు
ఖాళీగా ఉన్న జేబు
ముక్కలైన మనసు
మనకు జీవితంలో
ఎన్నో పాఠాలు గుణ పాఠాలు నేర్పుతాయి
పనియే దైవం నమ్మకమే
విజయానికి పరమపద
సోపానం ఆత్మవిశ్వాసమే
అభివృద్ధికి బాట
పట్టుదలే పెట్టుబడిగా
ప్రగతి పథంలో
ముందుకు వెళ్దాం
దేశ పురోగతికి
పాటుపడుదాం



నేదునూరి కనకయ్య

# జిల్లా కోర్టులో చెక్ బౌన్స్ కేసుల ప్రత్యేక లోక్ అదాలత్




జాతీయ మరియు తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థల ఆదేశాల మేరకు, కరీంనగర్ జిల్లాలో చెక్ బౌన్స్ కేసుల పరిష్కారం కోసం శనివారం ప్రత్యేక లోక్ అదాలత్ ను జిల్లా కోర్టులో నిర్వహించారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీ యస్. శివకుమార్ గారి పర్యవేక్షణలో, జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఇన్చార్జి కార్యదర్శి మరియు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి శ్రీమతి కె. రాణి గారి అధ్యక్షతన ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ప్రత్యేక లోక్ అదాలత్ లో భాగంగా కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న వివిధ చెక్ బౌన్స్ కేసులను స్వీకరించి, ఇరుపక్షాల పరస్పర అంగీకారంతో రాజీ మార్గంలో పరిష్కరించారు. ముఖ్యంగా జిల్లాలో ఉన్న యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు సంబంధించిన పెండింగ్ కేసులను పరిష్కరించారు. ప్రత్యేక లోక్ అదాలత్ లో 27 చెక్ బౌన్స్ కేసులకు సంబందించి రూపాయలు 46,87,540/- లు 37 బ్యాంకు కేసులకు సంబందించి రూపాయలు. 9,71,200 /- లు పరిష్కరం అయినట్టు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఇన్చార్జి కార్యదర్శి మరియు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి శ్రీమతి కె. రాణి గారు తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయాధికారులు, బ్యాంక్ అధికారులు, న్యాయవాదులు మరియు కక్షిదారులు పాల్గొని కేసుల సత్వర పరిష్కారానికి సహకరించారు.

# వరంగల్ అపోలో రీచ్‌లో ఉచిత జనరల్ మెడిసిన్ మెగా ఆరోగ్య శిబిరం



**జనసైన్యం సిటి**

ప్రజలకు అత్యాధునిక వైద్య సేవలను అందించాలనే లక్ష్యంతో అపోలో రీచ్ ఎన్ఎస్ఆర్ హాస్పిటల్ వరంగల్ ఆధ్వర్యంలో ప్రముఖ జనరల్ ఫిజీషియన్, డయాబెటాలజిస్ట్ డా. ఎన్. రాజి రెడ్డి సేవలతో జూలై 21, 22, 23 తేదీలలో ప్రత్యేక ఉచిత జనరల్ మెడిసిన్ ఆరోగ్య శిబిరం నిర్వహించనున్నట్లు ఆసుపత్రి యాజమాన్యం శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిబిరంలో మధుమేహం (డయాబెటిస్), అధిక రక్తపోటు (బీపీ), థైరాయిడ్ వ్యాధులు, వైరల్ జ్వరాలు, సాధారణ ఆరోగ్య సమస్యలు వంటి అనారోగ్యాలపై నిపుణుల వైద్య పరీక్షలు, సలహాలు, అవసరమైన చికిత్స అందించనున్నట్లు తెలిపారు. ఆరోగ్య శిబిరంలో భాగంగా సీబీపీ, రక్తంలో చక్కెర పరీక్ష, సీరమ్ క్రియాటినిన్ పరీక్షలను పూర్తిగా ఉచితంగా నిర్వహిస్తారని తెలిపారు. లిపిడ్ ప్రొఫైల్, థైరాయిడ్ ప్రొఫైల్, హెచ్‌బీఏ1సీ వంటి రక్త పరీక్షలపై 50శాతం ప్రత్యేక రాయితీ కల్పిస్తున్నట్లు తెలిపారు. మధుమేహం, బీపీ, థైరాయిడ్ వంటి వ్యాధులు ప్రారంభ దశలో పెద్దగా లక్షణాలు కనిపించకపోయినా, నిర్లక్ష్యం చేస్తే గుండె, మూత్రపిండాలు, కంటి చూపు వంటి కీలక అవయవాలపై తీవ్ర ప్రభావం చూపే ప్రమాదముందని వైద్యులు సూచిస్తున్నారు. అందువల్ల ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా వ్యాధులను ముందుగానే గుర్తించి సమయానికి చికిత్స పొందాలని సూచించారు. ఈ శిబిరం జూలై 21,22,23 తేదీలలో ఉదయం 10.00 గంటల నుంచి మధ్యాహ్నం 3.00 గంటల వరకు అపోలో రీచ్ ఎన్ఎస్ఆర్ హాస్పిటల్ వరంగల్?లో నిర్వహించబడతాయని తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు సెల్: 94598 75555 సంప్రదించవచ్చని తెలిపారు.

# మృతుడి కుటుంబానికి ముత్యం బాలగౌడ్ పరామర్శ

ఇల్లంతకుంట మండల కేంద్రానికి చెందిన బండారి శ్రీనివాస్ (వైన్స్) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, శనివారం సామాజిక సేవకుడు ముత్యం బాలగౌడ్ మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అనంతరం కుటుంబానికి అండగా నిలుస్తూ రూ.5 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా గౌడ సంఘం సభ్యులు కొయ్యడ రాజయ్య, దొడ్ల దేవేందర్, సారా నారాయణ, వొల్లాల రాములు, నాయిని తిరుపతి, బండారి శ్రీనివాస్, బొంగోని అనిల్, చందు,సాయి,పంజాల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

**జనసైన్యం సిటి**

